
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 15, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## గురుకులాల్లో విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



16లో...

**డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ప్రభుత్వం**

**ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు మంచి పేరు తేవాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్14, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని చాటి చెప్పిన ఘనత

# జిట్టాదే..!

**మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



బీబీనగర్ డిసెంబర్ 14, ప్రభాతవార్త: భువనగిరి గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలంగాణ అస్తిత్వాన్ని చాటి చెప్పిన ఘనత జిట్టా బాలకృష్ణా రెడ్డికే తగ్గుతుందని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ పోరు బిడ్డ, అభ్యుదయ వాది దివంగత జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన జిట్టా విగ్రహాన్ని శనివారం జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసిన సేవలు చెప్పుకోని బోలా శంకరుడు బాలకృష్ణా రెడ్డి అని అన్నారు.

2లో



2లో

## మెనూను ప్రతి పాఠశాలలో

# పాటించాలి

**రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను అన్ని పాఠశాలల్లో నూరుశాతం అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 13 : మునుగోడు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో డైట్ చార్జీల పెంపు, కామన్ మెనూ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 40 శాతం డైట్ చార్జీల చార్ట్‌ను ఆవిష్కరించారు.

## ఏటిఎంను ధ్వంసం చేసి

# రూ.23లక్షల నగదు అపహరణ

3లో...



**ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్**

మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త నల్లగొండ జిల్లా దామరచర్ల మండలకేంద్రంలోని అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై సమీపంలో ఉన్న ఎస్‌బిఐ బ్యాంక్ ఏటిఎంనుగుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.23లక్షలను దోచుకెళ్లారు.

## ప్రమాదవశాత్తు

# పత్తి మిల్లులో వ్యక్తి మృతి

నాగారం డిసెంబర్ 14 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు పత్తి మిల్లులో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగారం మండలం పరిధిలో ఈటూరు గ్రామ శివారులోని శ్రీనివాస పత్తి మిల్లులో పనిచేసేందుకు మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి నెల రోజుల క్రితం జీవనోపాధి కోసం వచ్చిన కట్టే నానక్ రామ్ (26) రోజువారిగాని పని ముగించుకొని ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడి తిరిగి పత్తి మిల్లు లో కి వెళ్ళి పత్తి బెళ్ళ పై పడుకొని ఉండగా రాత్రి సమయంలో పత్తి బెళ్ళు ప్రమాదవశాత్తు అతని మీదపడడం తో ఊపిరి అందక చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు.



2లో..

# తెలంగాణ అస్తిత్వాన్ని చాటి చెప్పిన జిట్టా: మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

మొదటి పేజీ తురువాయి..



యువతను సంఘటితం చేసి ఉద్యమ పోరు నడిపిన పోరు బిడ్డ బాలకృష్ణారెడ్డి అని అన్నారు. తాను పుట్టి పెరిగిన ప్రాంత ప్రజలకు మంచినీళ్లు అందించి అందరి బాధలో భాగమయ్యాడని అన్నారు. మూసి ప్రక్షాళన కోసం పాదయాత్ర చేసి ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. తెలంగాణ ధూంధాం సభలు అన్న, వంట వార్పు, తెలంగాణ జాతరలు అన్న గుర్తొచ్చే పేరు బాలకృష్ణారెడ్డిదేనని అన్నారు. స్వామి వివేకానందుడి ఆశయంతో ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచి నాయకులుగా ప్రజా ప్రతినిధిగా తీర్చిదిద్దిన ఘనత జిట్టాదేనని అన్నారు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువేనని, చేసిన పనికి ఎంతో గొప్పలు చెప్పుకునే నాయకులు ఉన్న నేటి రాజకీయాల్లో ఎవరైనా జిట్టాన్న ముందు దిగదుడుపేనని అన్నారు. జిట్టా బాలకృష్ణ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వేపూరి సోమన్న, యాట సంధ్యా కళాబృందం ధూంధాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిట్టా సునీత బాలకృష్ణారెడ్డి, జిట్టా బాల్ రెడ్డి, వివేకానంద రెడ్డి, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, టం టం భార్గవ్, చింతల లక్ష్మీనారాయణ, సోమారం శంకర్, కడెం సాయిలు సామల ప్రవీణ్ రెడ్డి, చెరుకు భాస్కర్ గౌడ్, గాండ్ల రవి, పాశం శంకర్ రెడ్డి, మద్దూరి జంగయ్య, ఎలిమినేటి కిషోర్ రెడ్డి మీసాల నర్సింహ్మా, జాన మల్లేష్, ప్రశాంత్ రెడ్డి, ఎలిమినేటి సుమన్ రెడ్డి, ఆల్వా వినయ్ రెడ్డి, జిట్టా యశ్వంత్ రెడ్డి, గోరుకంటి బాలచందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# మెనూను ప్రతి పాఠశాలలో పాటించాలి





మొదటి పేజీ తురువాయి..

విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇంత పెద్ద మొత్తంలో డైట్ చార్జీలను ఎప్పుడు పెంచలేదని, సరైన వంట సామాగ్రి లేక వంట ఏజెన్సీలు ,వంట మనుషులకు ఇబ్బందులు ఉండేవని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి 40 డైట్ చార్జీలు పెంచడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను తు.చా తప్పకుండా అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మెనూ నూటికి నూరు శాతం పాటించాలని, ఎలాంటి సాకులు చెప్పకూడదని, ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె ఆదేశించారు. ప్రతి పాఠశాల వద్ద డైట్ చార్జిల వివరాలు ,అలాగే ప్రతిరోజు విద్యార్థులకు అందించే భోజనం మెనూ వివరాలను అందరికీ కనిపించే విధంగా తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు. పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్స్ పై కూడా దృష్టి పెట్టాలని ,ఎవరికైనా ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వైద్యుల దృష్టికి ,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పరిశుభ్రత, చదువు తదితర అంశాలపై సూచనలు చేశారు. అలాగే వివిధ సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. గతంలో తాను ఇదే పాఠశాలను తనిఖీ చేసినప్పటికీ ఇప్పటికీ ఎంతో మార్పు వచ్చిందని, ఇందుకు ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిల ను ఆమె అభినందించారు. పాఠశాలలో ఫుడ్ సేఫ్టీ కమిటీ నిరంతరం భోజనాన్ని తనిఖీ చేయాలని, ఏ ఒక్కరు కలుషిత ఆహారం కారణంగా ఇబ్బంది పడకుండా చూసుకోవాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారి, డిపిఓ మురళి, ఎంపీడీవో విజయభాస్కర్, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# ప్రమాదవశాత్తు పత్తి మిల్‌లో వ్యక్తి మృతి

మొదటి పేజీ తురువాయి..

మృతుని కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగారం మండలం పరిధిలో ఈటూరు గ్రామ శివారులోని శ్రీనివాస పత్తి మిల్లు లో పనిచేసేందుకు మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి నెల రోజుల క్రితం జీవనోపాధి కోసం వచ్చిన కట్టే నానక్ రామ్(26) రోజువారిగాని పని ముగించుకొని ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడి తిరిగి పత్తి మిల్లు లో కి వెళ్ళి పత్తి బెళ్ళ పై పడుకొని ఉండగా రాత్రి సమయంలో పత్తి బెళ్ళు ప్రమాదవశాత్తు అతని మిద పడడం తో ఊపిరి అందక చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. పొద్దు నుండి అతని జాడ కోసం వెతకగా ఎక్కడ కనిపించలేదని కూలిన పత్తి బెళ్లను తొలగిస్తుండగా వాటి మధ్యలో విగత జీవిగా పడి ఉన్నాడని తోటి కూలీలు తెలిపారని అన్నారు. సమాచారం తెలుసుకున్న నాగారం సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి ఎస్ఐ ఐలయ్య లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచినామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని భార్య కట్టే ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



**కట్టంగూర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**
కట్టంగూర్ మండలం ఐటిపాముల గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో కామన్ డైట్ కార్యక్రమాన్ని ఎంపిడిఓ పెరుమళ్ళ జ్ఞాన ప్రకాశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ చార్జీలను నలభై శాతం పెంచారని, అవి నేటి నుంచి అమలు అవుతున్నాయన్నారు. అదే విధంగా అన్ని గురుకుల, వసతి గృహాల్లో కామన్ డైట్ పాటించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం ఎంపీడీవో పాఠశాలలోని వంటగదిని, స్టోర్ రూమ్ ను విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలని అడిగి తెలుసుకున్నారు. అయిటిపాముల పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ కుమార్, వార్డెన్ లకుమిళ్ళ జయమ్మ పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థునులకు దుప్పట్ల పంపిణీ



**కట్టంగూర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదివే బాలికలు శీతాకాలంలో చలికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన దుప్పట్లను మండల విద్యాధికారి అంబటి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉందని బాలికలు చలికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికలకు అందజేసే ఆహార పదార్థాలు అన్ని వేడిగా అప్పుడే తయారు చేసిన ఆహార పదార్థాలను వారికి అందించాలని నిర్వాహకులను కోరారు. బాలిక విద్యాలయంలో చదివే బాలికల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పించాలని వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

# బాలునాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలి

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతి**

**డిండి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
దేవరకొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జేర్పుల లక్ష్మీ తిరుపతి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం డిండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన నియోజకవర్గమైన దేవరకొండ నుంచి శాసనసభ్యులు ఎన్నికైన బాలు నాయక్ కు రాష్ట్రంలో గిరిజన సమస్యపై సమగ్ర అవగాహన ఉందని, ఆయనకు మంత్రివర్గంలో అవకాశం కల్పించడం ద్వారా మారుమూల దేవరకొండ లాంటి గిరిజన ప్రాంతం సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నేనావత్ బాలునాయక్ కు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



# మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 14:*


హాలియా మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిఅన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీలో అమృత్ 2.0 స్కీం కింద మంజూరైన 15 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాలియాలో ఒకనాడు ఒక గుడిసె నుంచి నేడు పట్టణం లాగా అభివృద్ధి చెందడానికి మా నాన్న జానారెడ్డి శ్రమ, పట్టుదల ఉందని వారి స్ఫూర్తిగా నియోజకవర్గం లో మున్సిపాలిటీనీ అగ్రగామీగా చేయడానికి కృషి చేస్తానన్నారు. అమృత్ స్కీం కింద మంజూరైన 15 కోట్లతో పాటు భవిష్యత్తులో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు మరో 50 కోట్లు నీటి కోసమే ప్రతిపాదనలు చేశామని, దీంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, మౌలిక వసతులు కల్పనకు 200 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పూర్తి చేశామని త్వరలోనే నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. ఇప్పుడు నిర్మించిన వాటర్ ట్యాంకుతో మొత్తంగా 19 లక్షల సామర్థం గల వాటర్ ట్యాంకులు పూర్తి అవుతాయని పెరగనున్న జనాభా కనుగుణంగా మరో 30 సంవత్సరాల వరకు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల అనుపమ నరేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్



తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రరెడ్డి, టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకటరెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్, నల్లబోతు వెంకటయ్య, అన్నపాక శ్రీనివాస్, నాయకులు పిల్లి ఆంజనేయులు, గౌని రాజ రమేష్ యాదవ్, రాజా ప్రసాద్, లింగయ్య, జూపల్లి శ్రీనివాస్, కమిషనర్ రామదుర్గా రెడ్డి, చాపల సైదులు, మాజీ జడ్పిటిసిలు అబ్బిడి కృష్ణారెడ్డి, నందికొండ రామేశ్వరీ మట్టారెడ్డి, భానుచందర్ రెడ్డి, మిట్టపల్లి వాసులు చల్ల మట్టా రెడ్డి పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య,పౌష్టికాహారం విద్యార్థులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### చైర్మన్ తిరుమల కొండ అన్నపూర్ణ



**ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ 14** బీసీ గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య పోషక ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ అన్నారు,శనివారం మహాత్మా జ్యోతిబా పూలే నాగార్జున సాగర్ గురుకుల పాఠశాలలోప్రభుత్వం నిర్వహించిన మెనూ పెంపు కార్యక్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొండ మున్సిపల్ చైర్మన్ తిరుమల కొండ అన్నపూర్ణ,పెద్దవూర ఎంఈఓ రాము పాల్గొన్నారు,అనంతరం విద్యార్థులతో కలిసి ఆహారం సేవించారు, వారితోపాటు రాజకీయ ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను సద్వినియోగం పరుచుకొని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత,గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు, రుచికరమైన, నాణ్యమైన భోజనం,కార్పొరేట్ విద్య అందించ డానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు, ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని అన్నారు,కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో తాగునీటి సమస్య లేకుండా చేస్తాం

### ఎమ్మెల్యే కుందుర్ జయ వీర్ రెడ్డి..

**ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ 14** నందికొండ మున్సిపాలిటీలో అమృత్ 2.0 నీటి పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి. నందికొండ మున్సిపాలిటీలో శనిారం నాడు 44 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది .అనంతరం మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీలో అమృత్ 2.0 నీటి పథకం త్రాగునీటి అవసరాల నిమిత్తం 44 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఎంపీ రఘువీర్ రెడ్డి అధ్యక్షతన రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ప్రజలకు కొన్ని వార్డులలో మిగిలిపోయిన రోడ్లు పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడవడానికి అన్ని వేళల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యపై మాట్లాడుతూ వీధిలైట్లు సమస్య తరచుగా జరుగుతుందని వాటికి తగినంత టాక్స్ రూపంలో మునిసిపల్ నుండి రాకపోవడంతో వాటికి తన సొంత నిధులతో చేపిస్తానని తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ పైలాన్ పిల్లర్ వద్ద నుండి జెన్కో కార్యాలయం వరకు ఉన్న రోడ్డు పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.



ఇంద్రమ్మ ఇళ్లకు సంబంధించి రాష్ట్రంలో కొన్నిచోట్ల ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే ప్రారంభమైందని నందికొండ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు అర్హులను గుర్తించి త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కర్ణాటక లింగారెడ్డి , హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి , చైర్పర్సన్ అన్నపూర్ణ , కమిషనర్ దండు శ్రీను , వైస్ ప్రసాద్ ,కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ , మంగత నాయక్ , అబిడి కృష్ణారెడ్డి ,రామకృష్ణారెడ్డి, ఉంగరాల శీను , పగడాల నాగరాజు రంగారెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలి

*హాలియా ప్రభాతవార్త డిసెంబర్ 14:*

గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, తహసిల్దార్ రఘు అన్నారు. శనివారం హాలియాలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యాలయంలో కామన్ డైట్ ప్రోగ్రాంను ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మెనూ విద్యార్థులకు సక్రమంగా అందే విధంగా కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కూడా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చదువుకొని ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎస్ఐ సతీష్ రెడ్డి, ఆర్. ఐ అశోక్ రెడ్డి, గురుకుల ప్రిన్సిపాల్ భవాని, మున్సిపల్ మేనేజర్ రషీద్, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# కాటన్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం

*ఆలేరు డిసెంబర్ 14 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ మల్లికార్జున కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భారీగా వత్తి దగ్ధమైంది. మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈప్రమాదంలో సుమారు 200 క్వింటాళ్ల పత్తి దగ్ధమైనట్లు అధికారులు తెలిపారు. ఆస్తినష్టం దాదాపు 15 లక్షలు ఉంటుందన్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. అగ్నిప్రమాదంలో వత్తి కాలి బూడిదైంది. మిల్లర్ రైతుల నుంచి కొనుగోలు చేసిన వత్తిని మిల్లు ఆవరణంలో స్టాక్ చేయగా సంఘటన చేసుకున్నదని తెలిపారు. దీంతో మిల్లులోని అధికారులు వరుగులు తీస్తూ బయటకు వచ్చారు

# ఏటిఎంను ధ్వంసం చేసి రూ.23లక్షల నగదు అపహరణ

### -ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్



**మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలకేంద్రంలోని అద్దంకి- నార్కట్‌పల్లి హైవేపై సమీపంలో ఉన్న ఎస్‌బిఐ బ్యాంక్ ఏటిఎంనుగుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి అందులో ఉన్న రూ. 23లక్షలను దోచుకెళ్లారు. ఈ సంఘటన శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల సెంటర్‌కు సమీపంలో ఉన్నటువంటి ఎస్‌బిఐ ఏటిఎంలోబ్యాంక్ సిబ్బంది శుక్రవారం సాయంత్రం రూ. 16లక్షల నగదు జమ చేయగా అప్పటికే 7లక్షల నగదుతో కలిపి రూ. 23లక్షల నగదు ఉందని చెప్పారు. కాగా గుర్తు తెలియని దుండగులు ఏటిఎంలోకి ప్రవేశించి ఏటిఎం కెమెరాలను నల్లటి రంగు పూసి,అలారం వైర్‌కట్ చేసి, ఏటిఎం మిషన్ డోర్‌ని తెరిచారు. క్యాష్ నిలువ చేసిన లోపటి మిషన్ డోర్‌ని తెరిచారు. క్యాష్ నిలువ చేసినలోపటి మిషన్‌ను గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి అందులో ఉన్న నగదును ఎత్తుకెళ్లారు. అనవాళ్లు చిక్కకుండా పెప్పర్ స్ప్రే వాడినట్లుపోలీసులు గుర్తించారు. ఏటిఎం మిషన్ డోర్ పగలగొట్టి ఉండడంపై అందిన సమాచారంతో మొదట మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, రూరల్ సిఐ వీరబాబులు ఏటిఎం వద్దకు చేరుకున్నారు. నల్లగొండ నుండి క్లూస్‌టీమ్, డాగ్‌స్క్వాడ్‌లను రప్పించి అదారాలు సేకరించారు. పోలీస్ జాగిలం వీర్లపాలెం రోడ్డులో కొంత దూరం వెళ్లి తిరిగి హైవేపైకి చేరుకున్నట్లు చెప్పారు. అదే విధంగాజిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్..ఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. సీసీ పుటేజిల అధారంగాప్రత్యేక బృందాలతో కేసు విచారణను వేగవంతం చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి పోలీసులు తెలిపారు.



# గ్రామీణ రహదారులకు మహర్దశ కల్పిస్తా : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త.**

మండలంలోని సిరిపురం గ్రామం నుంచి శ్రీరంగాపురం , సిరిపురం నుంచి చాకిరాల మీదుగా రత్నవరం వరకు 3.5 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలం లోని ప్రతి గ్రామంలో ప్రధాన రహదారులను బీటీ రోడ్లుగా మారుస్తానని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయిస్తు న్నట్లు గ్రామాలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకొస్తే నన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,పి.ఆర్ ఏఈ లావణ్య, మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి,గ్రామ మాజీ సర్పంచి మొక్కా బిక్షపతి, మాజీ ఎంపీటీసీ శెట్టి జ్యోతి సతీష్, కాగిత రామ చంద్రపురం పిఏసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దున్నా శ్రీనివాస్,వేపూరి తిరపమ్మ సుదీర్,బడేటి



వెంకటేశ్వర్లు,మండవి రంగా రెడ్డి,దేవబత్తిని రమేష్ ప్రసాద్ ,కాసాని వెంకటేశ్వర్లు,గడ్డం మల్లేష్ యాదవ్, గుజ్జా అంజి, వట్టికూటి చలపతి, పోలంపల్లి వీరయ్య, దేవాలయ చైర్మన్ తాలూరి రమేష్,పల్లపు శ్రీను, పాతకోట్ల రాము, మాతంగి మాదవరావు, ఎలుగూరి నాగరాజు,పాల్గొన్నారు.

## శ్రీ రఘునాథ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం**
**కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



**అనంతగిరి డిసెంబర్ 14 ప్రభాత వార్త:** మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ రఘునాథ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలక మండలి శనివారం ప్రమాణ స్వీకారం చేసింది. పాలకమండలి చైర్మన్గా తీగల నరసింహారావు తోపాటు సభ్యులను దేవాదాయశాఖ అధికారులు ప్రమాణం చేయించారు.ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎంతో పేరుగాంచిన దేవాలయంగా శ్రీ రఘునాథ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఉందని భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తుంటారు కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపకల్పన చేయాలని పాలకమండలి సభ్యులకు సూచించారు.పదవి ఆకాంక్షతో కాకుండా దేవునికి సేవచేయాలనే దృక్పదంతో ఉండాలని కోరారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ రఘునాథ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావుకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవాలను కోరారు. నూతనంగా ఎందుకు పాలకవర్గం సమన్వయంతో దేవాలయం అభివృద్ధికి పాటు పడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి,వంగవీటి రామారావు, పాండురంగారావు,వేనేపల్లి పెద్ద వెంకటేశ్వర్రావు,చిన్న వెంకటేశ్వరరావు, దేగ కొండయ్య,ముత్తినేని కోటేశ్వరరావు రామునేని శ్రీనివాసరావు,బాబు నాయక్,ఈదుల కృష్ణయ్య,వెంకట్ రెడ్డి,నాయకులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిలుకూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు గొప్పగా చదవాలని హుజూర్నగర్ హార్టికల్చర్ అధికారి ప్రదీప్తి అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు గతంలో ఎన్నడూ లేనంత గొప్పగా పెంచి దన్నారు. కొత్త డైట్ చార్టు గొప్ప గొప్ప రెస్టారెంట్లను తలదన్నేలా ఉంద న్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ప్రత్యేక డైట్ మెనూ ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా హుజూర్నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో కూడా ప్రత్యేక డైట్ చార్ట్ ను ఆవిష్కరించడంతో పాటు విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు, అధికారులతో సహపంక్తి భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిధి ప్రదీప్తి, పేరెంట్స్ కమిటీ గౌరవ అధ్యక్షుడు కందుకూరి గురవయ్య, అధ్యక్షురాలు విజయ



నిర్మల, ఉపాధ్యాయులు, అధ్యాపకులను వేదికపైకి ఆహ్వానించారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రత్యేక డైట్ రూపొందించిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చదువు మాత్రమే పేదరికం దూరం చేస్తుందని, చక్కటి భోజనాలు చేస్తూ, గొప్పగా ఆటలు రాణిస్తూ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని అందరిలో ఉత్సాహం నింపారు. పాఠశాల ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికే విద్యార్థులను తమ ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా తీర్చిదిద్దుతున్నారని, వారికి బంగారు భవిష్యత్తు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# సంక్షేమ హాస్టలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**తహసిల్దార్ ఆంజనేయులు**

**మునగాల, డిసెంబర్14, ప్రభాతవార్త** సంక్షేమ హాస్టలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ వలిగొండ.ఆంజనేయులు కోరారు శనివారం సంక్షేమ హాస్టలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంక్షేమ హాస్టల్లో, గురుకులాలలో విద్యనభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.స్థానిక బీసీ బాలుర వసతి గృహం నందు హాస్టల్ విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ గురుకుల విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించడంతోపాటు మెస్ కాస్మొటిక్ చార్జీలను గత నవంబర్ నెలలో పెంచడం జరిగిందని ,తద్వారా విద్యార్థులకు పాలు పండ్లు గుడ్లు స్వీటు రాగి జావా లాంటి పౌష్టికమైన భోజనం వసతి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, హాస్టల్లో గురుకులాల్లో వారికి కావాల్సిన కనీస సదుపాయాలను మెరుగుపరుస్తూ పరిశుభ్రమైన తాగునీరు ఆహ్లాదకరమైన వాతావరణం ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ఆట వస్తువులు ఏర్పాటు చేస్తుందని కావున విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యావసతిని ఉపయోగించుకొని ఉన్నతస్థానానికి చేరుకోవాలని వారు వారు తెలిపారు, ఈ సమావేశంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పాల్గొనగా, ఎస్సీ బాలుర వసతి గృహం నందు నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బి రాజు, కొక్కిరేణి ఎస్సీ బాలుర వసతి గృహం నందు నిర్వహించిన సమావేశంలో కొక్కిరేణి పల్లె దావకాన డాక్టర్ అస్లాం, నెమలిపురి గురుకుల పాఠశాల నందు నిర్వహించిన సమావేశంలో మండల పంచాయతీ అధికారి ధారా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు, అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్థానిక అధికారులు సంపత్తి సామూహిక భోజనాలు చేయడం జరిగింది, అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు వసతి గృహాల్లో పరిసరాలను హాస్టల్లో గురుకులాలలో విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని రకాల వసతులను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు జ్యోతి, భాస్కర్, నీలమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ



వార్త

## క్షీరాభిషేకం

**నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త.**



నడిగూడెం మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు లిఫ్టు ఉద్యోగులు శనివారం పాలాభిషేకం చేశారు. మండలంలో ఆర్ 9, ఎల్ 34,ఎల్ 35 లిఫ్ట్ ఇరిగేషన్ లో ఆపరేటర్లుగా,వాచ్ మెన్ లు గత 30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న మా శ్రమను గుర్తించి అర్హతలను బట్టి పంపు ఆపరేటర్లుగా,వాచ్ మెన్లుగా ఉద్యోగాలలో కొన సాగింపునకు హామీ ఇవ్వడం పట్ల లిఫ్ట్ ఉద్యోగులు హర్షం ప్రకటించారు.ఈ సందర్భంగా ఉత్తమ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరట్ల ప్రసాద్,వందిరి శ్రీనివాస్ రెడ్డి,దేవరంగుల మహేష్,మొక్క రాంబాబు, దేవరం శ్రీనివాస్ రెడ్డి, కొమ్మరాజు కృష్ణయ్య పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారానికి లోకదాలత్ చక్కని మార్గం

**కోదాడ, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**



దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్ తో కక్షిదారులకు డబ్బు,సమయం ఆదా అవుతాయన్నారు.రాజీ మార్గమే రాజ మార్గమని కక్షలు పట్టింపులకు పోయి కక్షి దారులు నష్ట పోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతోపాటు రాజీ పడదగిన అన్ని కేసులు కోదాడలోని అన్ని కోర్టులలో 2,132 కేసులు లోకాదాలత్ లో పరిష్క రించినట్లు తెలిపారు. 10 లక్షల రూపాయలు అపరాధ రుసుం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి లోక్ అదాలత్ సభ్యులు పద్మ, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, న్యాయవాదులు పాలేటి నాగేశ్వరరావు,తమ్మినేని హను మంతరావు, రంగారావు, శరత్ బాబు, ఉయ్యాల నరసయ్య, శాస్త్రి, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంకు కుర్చీల బహుకరణ

**అనంతగిరి డిసెంబర్ 14 ప్రభాత వార్త:** మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రానికి అదే గ్రామానికి చెందిన బానోతు హరి శనివారం 15 కుర్చీలను బహుకరించారు.అనంతరం బానోత్ హరి మాట్లాడుతూ తన సోదరుడు బానోతు ప్రసాద్ మా మధ్య లేకపోయినా సేవా కార్యక్రమాల రూపంలో తన జ్ఞాపకాలు ఉండాలని ఉద్దేశంతో సోదరుడు జన్మదిన వేడుకల సందర్భంగా కుర్చీలను బహుకరించినట్లు ఆయన తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తోడ్పాటు నందించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా బతికున్నప్పుడే బంధాలను వదిలేస్తున్న నేటి కాలంలో 8 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సోదరుడు జ్ఞాపకార్థంగా హరి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అంగన్వాడీ టీచర్ గుగులోతు గంగ తోపాటు పలువురు గ్రామస్తులు హరిని అభినందించారు.

## 1.37 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన

*మునగాల, డిసెంబర్ 14 (ప్రభాతవార్త*



మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామంలో నరసింహుల గూడెం నుండి జగన్నాధపురం వరకు 1,37 కోట్లతో నిర్మించనున్న పంచా యతీ రాజ్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే నలమాధ .ఉత్తంపద్మావతి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మారుమూల పల్లెలకు సైతం రోడ్డు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు, మండల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులు వెంచిచి నియోజకవర్గంలోని మునగాల మండలాన్ని అభివృద్ధిలో మొదటి భాగాన నిలుపుతానని ఆమె హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా మండల పరిధిలోని విజయ రాఘవాపురం గ్రామం నందు మొద్దుల చెరువు జాతీయ రహదారి నుండి రేపాల నరసింహుల గూడెం మీదుగా మోతే వరకు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి నిర్మాణ పనులను ఆమె ప్రత్యేకంగా పరిశీలించారు.సదరు కాంట్రాక్టర్ రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ స్థానిక గ్రామాల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వీలైనంత తొందరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ వ్యవసాయ శాఖ అధికారి బుంగ. రాజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే జైపాల్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, వేనేపల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం





ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 14:** విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కొండ భీమన పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే బిసి బాలుర గురుకుల పాఠశాల, పెంచికల్పహాడ్ లో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్, కాస్మోటిక్ చార్జీల పెంపుదల కార్య క్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసం గించారు. గత ప్రభుత్వం దోపిడీ చేసుకోవడమే తప్ప కనీసం విద్యార్థులకు సరైన భోజన వసతులు, కాస్మోటిక్ చార్జీలు చెల్లించకుండా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్య, పౌష్టికాహారం అందించేందుకు చర్యలు చేపట్టారని వివరించారు. ప్రస్తుతం ఉన్న డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిం దన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా విద్యార్థుల కోసం ఇటువంటి నిర్ణ యాలు తీసుకోలేదని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు అందరూ ఒకే దగ్గర చదువుకునేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విజ్ఞప్తి చేశారు. గురుకుల పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు. పెంచిన డైట్ చార్జీలతో విద్యార్థులకు సరైన భోజన సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల యాజమాన్యాన్ని, వంట చేసే వారిని ఆదేశించారు. నియోజకవర్గంలో తన హాయంలోనే ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలను, ఇతర పాఠశాలలను నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు గాను విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో ఆర్డిఓ రమణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, పాఠశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు నాణ్యమైన భోజనం అందిస్తుంది

ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**నిడమనూరు డిసెంబర్14 ప్రభాతవార్త** నిడమనూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన సౌకర్యం కల్పిస్తుందని అందువల్ల విద్యార్థులు బాగా కష్టపడి చదవాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. శనివారం నాగార్జున సాగర్ నియోజక వర్గంలోని నిడమనూరు మండలంలోని వేంపాడు తెలంగాణ బీసీ గురుకుల బాలుర పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు, కామన్ మెనూను కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యార్థులు సరియైన డేట్ చార్జీలు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వం రాగానే డైట్లో చార్జీలు 40 శాతం పెంచిందని ఇకపై విద్యార్థుల భోజనానికి ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం అందుతుందనిఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం చదువు కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో చలకుర్తిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఈనెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్ తడికి చేశారు. అంతేకాకుండా కాంట్రాక్టర్ తో మాట్లాడి ఎప్పటికప్పుడు గుడ్లు,కూరగాయలు,పాలు, సామాగ్రి పిల్లలకు ఇవ్వాలని ఆదేశించారు.భోజనం నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ప్రిన్సిపాల్ కు చెప్పారు. నియోజకవర్గంలో విద్య కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, సొంత నిధులతో నియోజకవర్గంలో అన్ని సంక్షేమ వసతి గృహాల పాఠశాలల విద్యార్థులకు వేల బెడ్ సీట్లు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నిడమనూర్ మండల ప్రత్యేక అధికారి పిడి రాజ కుమార్, బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ స్వప్న, తహసిల్దార్ కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి రామేశ్వరి ముట్టారెడ్డి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ మేరెడ్డి వెంకట్ రాహుల్ రెడ్డి,మాజీ సర్పంచ్ మేరెడ్డి వెంకటరమణ, ఎడవల్లి వల్లబ్ రెడ్డి, చిన్న వీరయ్య, పోలే రవి,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాయ్స్ హాస్టల్ లో డైట్ మెనూ ప్రారంభించిన ఎంఈఓ

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 14:*



డైట్ చార్జీలు పెంచినందున హాలియాలోని బీసీ బాయ్స్ హాస్టల్ లో డైట్ మెనూ ను స్పెషల్ ఆఫీసర్, అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వము పేద పిల్లలు చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మరియు గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులు ఈ మంచి సదుపాయాన్ని ఉపయోగించుకొని బాగా చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హాలియా ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, నోవా, బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ విక్రం నాయక్. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలుర గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డైట్ చార్జీలు 40శాతం, కాస్మాటిక్ చార్జీలు 20 శాతం పెంచిన నేపథ్యంలో కేతేపల్లి మండలంలోని మూసీ మహాత్మ జ్యోతిరావ్ పూలే బాలుర గురుకుల పాఠశాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి డైట్ మరియు కాస్మాటిక్ మెనూను ప్రారంభించారు. అనంతరం పాఠశాలల్లోని స్టోర్ రూమ్, టాయిలెట్స్ పరిశీలించారు. విద్యార్థులకు బోజనాలు వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటి చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, తాటికల్ పిఏసిఎస్ చైర్మన్ ఎన్. వెంకటేశ్వర రావు, ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు, ఎంఈఓ రాఘవేంద్ర, ప్రిన్సిపల్ ధనమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

*కోదాడ, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్థానిక శాసన సభ్యురాలు నలమాల పద్మావతి రెడ్డి పేర్కొన్నారు శనివారం స్థానిక మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో ఇటీవల ప్రభుత్వం పెంచిన మెస్ కాస్మోటిక్ చార్జీల కార్యక్రమాన్ని ఆమె ప్రారం భించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు గురుకుల పాఠశాలలో విద్యార్థుల ప్రమాణాల స్థాయిని పెంచేందుకు ప్రభుత్వం మిస్ ఛార్జీలను పెంచిందన్నారు విద్యార్థులు వసతి గృహాలలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విజయాలను సాధించాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ప్రిన్సిపాల్ మాధురి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

*దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 14:*



అయ్యప్ప స్వామి 38వ మండల పూజ మహోత్సవ కార్యక్రమం పోస్టర్ ను శుక్రవారం పట్టణంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్ర మోళి గురు స్వామి, ఆలయ అధ్యక్షులు పెండ్కర్ నాగేశ్వరరావు గురు స్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిలువేరు చంద్రమోళి గురు స్వామి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన మండల పూజ మహోత్సవం, 22న స్వామి వారి ఊరేగింపు, 23న మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, అలాగే అయ్యప్ప స్వామి వారి యొక్క కృపకు పాత్రులు అయి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, గోపర్ల శ్రీను, చిలుకూరు భద్రయ్య, బెల్లిదే శ్రీనివాస్, కుంభం శ్రీనివాస్ గౌడ్, నారాయణదాస్ చండీశ్వర్, జల్దా భాస్కర్, నేనావత్ పాండు, కర్నాటి మణిదీప్, తదితర స్వాములు పాల్గొన్నారు,

# మునుగోడు నియోజకవర్గ కేంద్రానికి నూతన బస్సులు

...ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

...బస్సును నడిపిన ఎమ్మెల్యే





**మునుగోడు,డిసెంబర్14,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఆరు కొత్త బస్సులు ప్రారంభం కాగా, శనివారం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం డ్రైవింగ్ సీట్‌లో కూర్చొని ఉత్సాహంగా బస్సును నడిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో మునుగోడు నియోజకవర్గంలో బస్సు సౌకర్యంలేని వివిద గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గతంలో వినతి పత్రం అందించారు.ఎమ్మెల్యే కోరిక మేరకు 6 నూతన బస్సులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బస్సులను మంజూరు చేసిన రవాణాశాఖ మంత్రి నియోజకవర్గ ప్రజల తరుపుల ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.కృతజ్ఞతలు తెలిపారు. ఈ బస్సు సర్వీసులు దేవరకొండనుండి మల్లేపల్లి,ముష్టిపల్లి, మర్రిగూడ, శివన్నగూడెం, వలిగొండ ద్వారా యాదగిరి గుట్ట,అదేవిదంగా నాంపల్లి మాల్ ద్వారా హైద్రాబాద్, నల్లగొండ నుండి కాంచనపల్లి,మునుగోడు ,చొల్లేడు, గట్టుప్పల్ ,శివన్నగూడెం,మర్రిగూడ ద్వారా మాల్, బోయపల్లి రంగాపూర్ ద్వారా ఇబ్రహీంపట్నం,చండూరు ,లెంకలపల్లి మర్రిగూడ ద్వారా మాల్ రూట్లలో ఈ బస్సులు నడవనున్నాయి.బస్సులను మంజూరు చేయిచిన ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షేమ వసతి గృహాల్లో మెనూను సక్రమంగా పాటించాలి

...విద్యార్థులకు నాణ్యమై భోజనం అందించాలి

...తహసీల్దార్ బి.శ్రీనివాసులు





**మర్రిగూడ,డిసెంబర్14,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాలమేరకు సంక్షేమ వసతి గృహాల్లో మెనూను సక్రమంగా పాటించి విద్యార్థులకు సరైన సమయంలో నాణ్యమైన భోజనం అందించాలని మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులు,ఎంపిడివో జిసి మున్నయ్యలు కోరారు.శనివారం సంక్షేమ వసతి గృహాల సంబరాల బాట కార్యక్రమంలో పాల్గొని మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ,బిసి హాస్టల్‌లను తనిఖి నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విధి విధానాలలో విద్యార్థులపట్ల మెనూ విషయంలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. అనంతరం హాస్టల్ విద్యార్థులక సంబందించిన సౌకర్యాలను ప్రతి ఒక్కటీ పరిశిలించారు. భోజనాలను విద్యార్థులకు వడ్డించి తల్లిదండ్రులకు కూడా భోజన సదుపాయాలను కల్పించారు. అధికారులు విద్యార్థులతో సహపంక్తి భోజనాలు చేశారు. తల్లిదండ్రులను, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్‌లు రమేష్,శ్రీనివాస్,లింగయ్య,ఏవో మల్లేష్,వసతి గృహాల సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు

..కట్టా సుధాకర్‌రెడ్డి




**చింతపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని స్థానిక ఎన్నికల నల్లగొండ జిల్లా ఇన్చార్జ్,బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు.కాంగ్రెస్ ఏడాది పాలనలో విగ్రహాల రూపాలు మారుతున్నాయి,పార్టీల జెండాల రంగుల మారు ున్నాయి కానీ రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పులేదని అన్నారు.ఏడాది నుండి కాంగ్రెస్ పార్టీ ఊదరగొడుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులు,కాళేశ్వరం ప్రాజెక్ట అక్రమాలు, విద్యుత్ ఒప్పందాలలలో జరిగిన అవకతవకలు,రోడ్ సీజ్ విషయంలో అక్రమంగా అనుమతులు ఇచ్చిన కార్ రేస్ కేస్ ,భూదందా, ధరణి అక్రమాలు జన్వాడ ఫామ్ హౌస్ కేసుల్లో ఒక్కటి కూడా ఇప్పటివరకు నిరూపించ లేకపోతున్నారని అన్నారు. పైగా కెసిఆర్ కుటుంబంపై ఈగ వాలనివ్వడంలేదని, కెటిఆర్ భరితెగించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శిస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఎందుకు నోరు మెదపడంలేదని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం టికెట్లు అమ్ముకున్నట్టే కెసిఆర్ కుటుంబానికి అమ్ముడు పోయి ఉండాలన్నారు.ఆలోచించకుండా ఆరు హామీలు ఇఇచ్చ ఎన్నికల్లో గెలిచి 6 గ్యారెంటీలు ఇప్పటికీ దిక్కులేదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు అతి తక్కువ సమయంలో కాంగ్రెస్ పార్టీని చీదరించు కుంటున్నారన్నారు. ప్రత్మామ్నాయంగా భారతీయ జనతాపార్టీ రాష్ట్రంలో ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యకర్తలు క్రియా శీలకంగా పని చేయాలని ,బూత్ కమిటీ పూర్తి చేసుకున్న పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్,ఓబిసి జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్,బిజెవైఎం మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్‌గౌడ్,రాపర్తి సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ మండపానికి విరాళం



**నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త.** నడిగూడెం గ్రామంలో గల శ్రీ కోదండ రామస్వామి దేవాలయముకు అనుబంధంగా నిర్మిస్తు న్నకళ్యాణ మండపమునకు గ్రామానికి చెందిన గుండు లింగరాజు సునీత దంపతులు 10116/రూ..ల నగదును శనివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విరాల దాతలను కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండ వెంకట సత్య నారాయణ, కోశాధికారి వంద నపు సూర్యప్రకాశ్ రావు, భువనగిరి ఉపేందర్ లు పాల్గొన్నారు.




## కార్మికులకు భోజనం ప్యాకెట్‌లు పంపిణి

**చండూరు రూరల్,డిసెంబర్14,ప్రభాతవార్త:**



గద్దర్ అవార్డు గ్రహీత న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో చండూరు మండలంలో గల బంగారిగడ్డ పత్తిమిల్లు దగ్గర నివాసం ఉంటూ పని చేసుకుంటున్న కార్మికులకు శనివారం గీతా విద్యాలయం కరస్పాండెంట్ పోలోజు నరసింహచారి సహకారంతో బిర్యాని ప్యాకెట్‌లను అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజులు,పెళ్లి రోజులకు తమ వంతుగా ఆకలి అన్నవారికి అన్నదానాలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలోజు కిరణ్‌రాజు,షేక్ సలీం,ఆర్ఎంపి డాక్టర్,తదితరులు పాల్గొన్నారు.

## బోడంగిపర్తి బాలుర గురుకుల పాఠశాలను సందర్శించిన ..వ్యవసాయ అధికారి పద్మజ




**చండూరు,డిసెంబర్14,ప్రభాతవార్త:** చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను శనివారం మునుగోడు మండల వ్యవసాయ విస్తరణ అధికారి పద్మజ సందర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన డైట్ చార్జీలు 40 శాతం,కాస్మోటిక్ చార్జీలు 200శాతం పెంచిన నేపథ్యంలో ఆమె డైట్,కాస్మోటిక్ మెనూను ప్రారంభించారు.అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్స్ .టాయిలెట్స్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, మంచుకంటి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు అన్నదానం

**మునుగోడు,డిసెంబర్14,ప్రభాతవార్త:**



కులమత బేధాలు లేకుండా అందరూ సోదరభావంతో కలిసి మెలసి ఉండాలని తమ నాయకుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్ఫూర్తితో మునుగోడు పట్టణ కేంద్రంలోని అయ్యప్ప మాలధారణ స్వాములకు మాజి కోఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి కాలేద్, ఎండి గౌస్,ఎండి గాలిబ్, అల్లావుద్దీన్, జాల వెంకన్న యాదవ్, పాల్వాయి జితేందర్‌రెడ్డి, చెరుకుపల్లి వెంకన్న,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో పెంచిన డైట్ చార్జీలు, కామన్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం




నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 14

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన 40 శాతం డైట్ చార్జీలు, కామన్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన నకిరేకల్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో పెంచిన డైట్ చార్జీలు, కామన్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత 7, 8 సంవత్సరాలుగా నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల డైట్ చార్జీలను పెంచలేదని, దీనివల్ల విద్యార్థులు పౌష్టికాహారం కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సంవత్సరం 40 డైట్ చార్జీలను పెంచడమే కాకుండా, కాస్మెటిక్ చార్జీలను సైతం పెంచడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించేందుకు పెంచిన డైట్ చార్జీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియా, సెల్ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానానికి రావాలని ఆయన



ఆకాంక్షించారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు దృష్టి కేంద్రీకరించాలని ఆయన అన్నారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, గుణాత్మక విద్యను, నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిందిగా పాఠశాలల యజమాన్యా లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత,వైస్ చైర్మన్ ఉషారాణి, స్పెషల్ ఆఫీసర్ జి సుధీర్, పాఠశాల ప్రిన్సిపల్ జె.శోభారాణి, ఎంఈఓ నాగయ్య తదితరులు హాజరయ్యారు

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దైద రవీందర్

కేతేపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు రావిరాల దయాకర్ మాతృమూర్తి రావిరాల కౌసల్య దశదినకర్మలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరితో పాటు కాసనగోడు గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిరోల్లు ఉపేందర్‌రెడ్డి పెడెం విజయ్ భిక్షం, రాపోలు శివయ్య, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వంలో తెలంగాణలో గురుకుల విద్యాలయాల బలోపేతానికి కట్టుబడి ఉందని, వాటి అభివృద్ధికి పెద్ద పీట వేయడంతో పాటు అని మౌళిక సదుపాయాలకల్పనతో పాటు విద్యార్థులకు అందించే మెస్ చార్జీలను పెంచిందని గురుకులాల స్పెషల్ ఆఫీసర్ కట్టంగూరు తహశీల్దార్ ప్రసాద్ అన్నారు. శనివారం ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా మండలంలోని చిన్ననారాయపురం గ్రామంలో ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో నిర్వహించారు.కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని గురుకుల విద్యాలయాలకు మెస్ చార్జీలు, విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను పెంచి మంచి వాతావరణం ఏర్పాటుకు ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లను ఆయన వివరించారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నడిపిస్తున్న గురుకుల విద్యాలయాలను విద్యార్థులు సద్వినియోగపరుచుకుని ఉన్న స్థాయికి ఎదగాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి వారి తల్లిదండ్రులు, అధికారులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనాలు చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ శమంతకమణి, ఏటి గిరిప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణవేణి, సాజియా, పేరెంట్స్ కమిటి ప్రధాన కార్యదర్శి కొమ్ము గిరి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతి

చిట్యాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త



చిట్యాల మున్సిపల్ లో రైల్వే స్టేషన్ దారిలో వెళ్లే దారిలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ ఐ ధర్మా చెప్పిన వివరములు ప్రకారం జిల్లాలోని కేతేపల్లి గ్రామానికి చెందిన రామగిరి శ్రీనివాస వరప్రసాద్ (60) అనుమానస్పదంగా మృతి చెందారు. మృతుని గొంతు కోసి ఉన్నది. శ్రీనివాస్ గత 15 సంవత్సరాలుగా జగిత్యాలలో రూరల్ డెవలప్మెంట్ కార్యాలయంలో జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్గా కాంట్రాక్టు ఉద్యోగం చేయుచున్నాడు. శుక్రవారం స్వగ్రామమైన కేతపల్లి లో కౌలు డబ్బులను తీసుకువస్తానని ఇంటి నుండి బయలుదేరాడు. మృతదేహం వద్ద పెస్టిసైడ్ బాటిల్, చాకు లభించాయి. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. శ్రీనివాస్ భార్య రుక్మిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థిని భూపతి పూజితకు ప్రతిభ పురస్కారం

తెలంగాణ రాష్ట్రం నుంచి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన ఏకైక విద్యార్థిని భూపతి పూజిత


**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 14** స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థిని భూపతి పూజిత హిందీ ప్రతిభ పరీక్షలు రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విషయం తెలిసిందే. ఇది ఇలా ఉండగా మన సంస్కృతి సంస్థ వారు గత నెలల్లో నిర్వహించిన రాష్ట్రీయ హిందీ ప్రతిభ పరీక్ష 2024లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన కు గాను శుక్రవారం నాడు హైదరాబాదులో తెలంగాణ సారస్వత పరిషత్ లో , శ్రీ డా॥ ప్రముఖ కవి ఉత్తమ జాతీయ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ గారి చేతుల మీదుగా 2000 రూపాయలు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రం




పూజిత కు అందజేశారు.పూజిత రాష్ట్రస్థాయి మూడో ర్యాంక్ సాధించటమే కాకుండా తెలంగాణ రాష్ట్రం నుంచి ర్యాంకు సాధించిన ఏకైక విద్యార్థిని పూజిత స్థానిక పాఠశాల అయినటువంటి సెంట్ ఆన్ పాఠశాల నకిరేకల్ కు ఘనత దక్కింది.

## అపరిశుభ్రత మధ్య ఆరోగ్యం ఎక్కడ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



పల్లెల్లో ఆరోగ్య సమస్యలు తీర్చడానికి ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాల్లో నే అపరిశుభ్రత ఉంటే పల్లె ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సేవలంది స్తాయని ప్రశ్నిస్తు న్నారు గ్రామస్థులు. మండలం లోని యల్లారెడ్డి గూడెంలో ఆరోగ్య సేవ లందించడానికి ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వలన ప్రజలు అక్కడి సేవలను వినియోగించు కోడానికి బెదురు తున్నారని, గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఉన్నా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యానికి నెలవైన పల్లె దవాఖానాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడడానికి కారణం అధికారుల పర్యవేక్షణ లోపమా లేక ఇంకా ఏదైనా కారణ మయినప్పటికీ ప్రశ్న గ్రామ ప్రజల ఆరోగ్యానికి సంబంధించిందని వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు మంచి విద్య, పౌష్టికాహారాన్ని అందించాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్ట పరచడానికి ప్రభుత్వం మెస్ చార్జీలను, కాస్మొటిక్ చార్జీలను పెంచిన దృష్ట్యా వాటికి అనుగుణంగా విద్యార్థులకు మంచి విద్యను, పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని మహాత్మాజ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో పెంచిన చార్జీలను, కామన్ డైట్‌ను ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో ప్రారంభించే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం కల్పించే ప్రతి సౌకర్యాన్ని విద్యార్థులు ఉపయోగించుకుని జీవితంలో స్థిరపడే విధంగా మంచిగా చదివి ప్రయోజకులు కావాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం ఆయన పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశం, డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ,అధ్యాపక బృందం,విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.



## శాస్త్రోక్తంగా సుదర్శన హోమం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త




ప్రతి నెల రోహిణి నక్షత్రంను పురస్కరించుకుని మండలంలోని హరిహరక్షేత్రమయిన గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో స్వామి అమ్మవార్ల సన్నిధిలో వైష్ణవ సాంప్రదాయం ప్రకారం సుదర్శన హోమాన్ని శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ సుదర్శన హోమమును నిర్వహిస్తారు. శనివారం రోహిణి నక్షత్రంను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో శ్రీసుదర్శన హోమమును ఆలయ అర్చకులు , ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరీ దేవి దంపతుల ఆధ్వర్యం లో నిర్వహించారు.కార్యక్రమంలో హోమంలో పాల్గొన్న దంప తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.పౌర్ణమి సందర్భంగా నేడు స్వామి అమ్మవార్ల మాస కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్ద ప్రసాదాలను, అన్నప్రాసాదాలను స్వీకరించి భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఒక ప్రకటనలో తెలిపారు.

# కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్





*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 14*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒకే విధమైన మెనూ ఉండాలని విద్యార్థుల చదువుతోపాటు ఆరోగ్యం పట్ల తీసుకున్న నిర్ణయం తో నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ నల్గొండ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కొరకు చదువుతోపాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఒకే రకమైన పౌష్టిక ఆహారం అందించే విధంగా డైట్ చార్జీలు 40 కాస్మోటిక్ చార్జీలు 200 పెంచుతూ తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, ఆరోగ్యంగా ఉంటూ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం స్టోర్ రూమ్, కిచెన్ ఇతర పరిసరాలు పరిశీలించి విద్యార్థుల సమస్యలు వారికి కావలసిన సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి సి ఐ రాఘవరావు టూ టౌన్ సీఐ డానియల్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకుల వసతి గృహాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





*కొండమల్లేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చెన్నారం దేవత్ పల్లి గేట్ లో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల పాఠశాలలో శనివారం ఎమ్మెల్యే బాలు నాయక్ వసతి గృహాలు, కిచెన్, టాయిలెట్స్, తరగతి గదులు, డిజిటల్ బోర్డ్ పరిసర ప్రాంతాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల హాస్టల్ లో భోజనం సరిగ్గా పెడుతున్నారా,బోధన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యారులతో ముఖాముఖీ సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, అంకుఠిత సాధన లక్ష్యంతో చదువులు పూర్తి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చూట్టింది అని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో మరింత నాణ్యమైన ఆహారాన్ని అందించడంతోపాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి సర్కార్ ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించానే ఉద్దేశ్యంతో మెస్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతానికి పెంచడం అదేవిధంగా సన్న బియ్యం అందించడం ద్వారా పిల్లలు హర్షిస్తున్నారని అన్నారు.పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని అధికారులను సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ప్రతి ఒక్కటి అమలు చేస్తూ, అప్పుల ఊబీలో ఉన్న రాష్ట్రాన్ని మెరుగు పడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.అనంతరం గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం వారు ఎమ్మెల్యే కోరగా వెంటనే స్పందించి, బోర్ వెల్ వాహననికి పిలిచినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం వారు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలోడిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్, కొండమల్లేపల్లి స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రేణుక, మిషన్ భగీరథ డిఈ నగేష్, ఎఈ మల్యాద్రి, ఎస్టి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శారద, వైస్ ప్రిన్సిపాల్ ఇంద్రావతి, భారతి, డైట్ ఇన్చార్జ్ నాగమణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎ కైసర్ ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కొర్ర రాంసింగ్, మాజీ ఎంపిటిసిలు జగన్ నాయక్, రాజు నాయక్, మాజీ సర్పంచులు బీమ్ సింగ్, రాములు నాయక్, లాలు నాయక్, అనిత రాములు నాయక్, మాడ్గుల యాదగిరి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,కోట్ల జగదీష్ పటేల్, యేకుల అనిత సురేష్, ఇస్లావత్ సురేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,విద్యార్థులతల్లిదండ్రులు,ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# లక్ష్యాలను సాధిస్తున్న గురుకుల విద్యార్థులు

**నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త** స్థానిక సాంఘిక సంక్షేమ బాలికలగురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారని,ప్రభుత్వము కల్పించే సౌకర్యాలను వినియోగించు కొని ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని మండల పరిషత్ అధికారి విజయకుమారి అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శని వారము పెంచిన మెస్ , కాస్మోటిక్ చార్జీలను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. గురుకులాల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు . మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు . మరింత ఉత్సాహంగా చదువుకోవడానికి దోహదపడుతుందన్నారు.పండుగ వాతావరణం లో కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు . విద్యార్థులు గురుకుల పాఠశాలలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రిన్సిపల్ సిహెచ్ . వాణి మాట్లాడుతూ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అందరి సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆంగ్ల భాషలో విద్యార్థులు పట్టు సాధించేలా నిరంతరము కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు . ఆంగ్ల మాధ్యమం పాఠశాల అయినందున విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరము కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక బిసి బాలికల వసతి గృహంలో కూడా ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ తాసిల్దార్ హేమలత ప్రారంభించారు. విద్యార్థు లకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ. వెంకటేశ్వర్లు, సునీత, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు బాణాల నాగరాజు ,ఉపాధ్యక్షుడు వీరస్వామి, ఆర్ ఐ గోపాలకృష్ణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లతీమూన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు . ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .



## నల్లగొండ



# సంక్షేమ వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభం


### విద్యార్థు లకు నాణ్యమైన భోజనం అందించాలి ఎంపీడీవో ఎల్. చంద్రమోళి



**పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 14ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని సంక్షేమా వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ ప్రవేశపెట్టగా శనివారం నాడు మండల కేంద్రంలోని హాస్టల్లో నూతన మెనూ డైట్ ను ఎంపీడీవో ఎల్, చంద్రమోళి ప్రారంభించారు, అనంతరం ఆశ్రమ పాఠశాలలో పాఠశాలలను, స్టోర్ రూం ను, కిచెన్ రూమ్, పరిశీలించడంతోపాటు వారికి సలహాలు సూచనలు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వంగా అందిస్తున్న వసతుల సౌకర్యాలను వారికి అందే విధంగా చూసుకోవాలని అన్నారు, విద్యార్థులు, ఉపాధ్యాయుల, తల్లిదండ్రులతో సహపంక్తి భోజనాలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వసతి గృహం వార్డెన్ లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, గోపి, ధనంజయ్య, లక్ష్మమ్మ, అనిల్, వెంకటమ్మ, దిలీప్, అంజమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు,

# శాగంపెద్దిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 14:*



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు శాగం పెద్దిరెడ్డి తల్లి శాంతమ్మ శనివారం రోజు మరణించడంతో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి తిరుమలగిరికి విచ్చేసి. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దిరెడ్డి స్వగృహానికి వెళ్లి శాంతమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా వారి కుటుంబసభ్యులను పరామర్శించినారు.. ఆయన వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ చైర్మన్ సలహాదారు యడవల్లి నరేందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, కుందూరు వెంకట్ రెడ్డి,గొడపర్తి ప్రసాద్, అబ్బిడి కృష్ణారెడ్డి,చింతల చంద్రారెడ్డి, నందికొండ రామేశ్వరి,శాగం రాఘవరెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి,,శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, శాగంలింగారెడ్డి, శాగం నాగిరెడ్డి, షేక్ సుభాని , నాగేండ్ల భాస్కర్ రెడ్డి,తదితరులు ఉన్నారు




# రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

## విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్

*భువనగిరి రూరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త :*

భువనగిరి మండలం అనంతారంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో శనివారం నూతనంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వివిఎస్‌ఎన్ వి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. వంటగదిని, నిత్యావసర సరుకులను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సూచి ంచారు. కార్యక్రమంలో శీవీని కన్వీనర్ ప్రిన్సిపల్ వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా దీళిదీవీ సర్ఫ్ జిల్లాఅధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారుల ఆధ్వర్యంలో 17 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలోని కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త డైట్ మెనూ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతోనూ కలిసి భోజనం చేశారు.




# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో కృష్ణవేణి విద్యార్థుల ఘనత

*రామన్నపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

జిల్లా కేంద్రం భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాంలో మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి ప్రిన్సిపల్ బి యాదగిరి తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భువనగిరిలోని విద్యా జ్యోతి ఉన్నత పాఠశాలలో ఈనెల 12 ,13 తేదీలలో జరిగిన సైన్స్ ఫెయిర్ లో పాఠశాల విద్యార్థి వి. చరణ్ తేజ్ ఏడవ తరగతి విద్యార్థి, ఫుడ్ అండ్ హెల్త్ జూనియర్ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి కి ఎంపికైనట్లు అలాగే ఎస్ కారుణ్య ఏడవ తరగతి విద్యార్థిని మ్యాథమెటికల్ మోడలింగ్లో జూనియర్ విభాగంలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఘనతను సాధించిన విద్యార్థులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నట్లు పేర్కొన్నారు 9వ తరగతికి చెందిన వి ప్రణతి నేచురల్ ఫామింగ్ సీనియర్ విభాగంలో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి అలాగే రిక్షా సదాఫ్ అనే విద్యార్థి మిల్లెట్ ఫర్ సస్టైనబుల్ ఫీచర్స్ సెమినార్ విభాగంలో జిల్లాస్థాయి తృతీయ బహుమతి సాధించినట్లు వారు తెలిపారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించి జిల్లా స్థాయికి సన్నద్ధులు చేసిన గైడ్ టీచర్స్ మురళి రషీద్ లావణ్య మహాలక్ష్మి నరేష్ ప్రవీణ్ తదితరులను యాజమాన్య బృందం అభినందించారు



# ఘనంగా జిట్టా బాలకృష్ణ రెడ్డి జయంతి వేడుకలు

*బీబీనగర్ డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు, సుజలధాత స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆల్వా వినయ్ రెడ్డి సహకారంతో బీబీనగర్, కొండమడుగు గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి పురస్కరించుకొని కొండమడుగు మెట్టు వద్ద గల మంగళ్ల మైసమ్మ ఆలయం వద్ద ఎలిమినేటి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, సామల ప్రవీణ్ రెడ్డి, నివాస్ రెడ్డి, చెరుకు భాస్కర్ గౌడ్, గాండ్ల రవి, చింతల లక్ష్మీనారాయణ, సోమారం శంకర్, కడెం సాయిలు, మద్దూరి జంగయ్య, మీసాల నర్సింహ్మా, జాన మల్లేష్, ప్రశాంత్ రెడ్డి, ఎలిమినేటి సుమన్ రెడ్డి, ఎండి మోహిన్, ఎలుగల నరేందర్, జిట్టా యశ్వంత్ రెడ్డి, గోరుకంటి బాలచందర్, రంగ గోపాల్ గౌడ్, నాగరాజు, దేశం విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 15న చౌటుప్పల్ లో జరిగే సిపిఎం జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలి

## జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు

*గుండాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*

సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పల్ లో జరిగే జనజాతర బహిరంగసభకు అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు కోరారు. శనివారం గుండాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలోమాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండకట్టడంలో సిపిఐ(ఎం) అగ్రభాగాన ఉంద న్నారు. పెరుగుతున్న ధరల నియంత్రణ, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి, మహిళలకు రక్షణ కల్పించటంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించ్చారు. దేశంలోని వివిధ రాష్ట్రాల హక్కులు, స్థానిక సంస్థల ప్రయోజనాలకు భంగం కలిగించే జమిలీ ఎన్నికల చట్టాన్ని పార్లమెంటులో సిపిఎం అడ్డుకుంటుందని తెలిపారు. డిసెంబర్ 16,17 తేదీల్లో చౌటుప్పలలో జరిగే జిల్లా మూడవ మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలను సమీక్షించుకొని రాబోయే కాలంలో నిర్వహించాల్సిన ప్రజా పోరాటాలకు రూపకల్పన చేసేందుకు జిల్లా మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగనున్నాయని తెలిపారు.



# మృతుని కుటుంబానికి ఓల్డ్ సిటీ కాలనీ వాసులు ఆర్థిక సహాయం

*ఆత్మకూరు ఎం డిసెంబర్ 14 ప్రభాత వార్త:*

మండల కేంద్రలోని ఓల్డ్ సిటీ కి చెందిన చేపూరి సోమేశ్వేర్ సాయి తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో కొద్ది రోజుల ముందు మృతి చెందగా వారి కుటుంబాని పరామర్శించి శనివారం ఓల్డ్ సిటీ నివాసులు 30,000 రూపాయలు, 25 కేజిల బియ్యం సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అద్యక్షులు కోరే మల్లేష్ ,ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ ,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ మాజీ కమిటీ ఛైర్మన్ మురారిశెట్టి మల్లేశం,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్లు దిగోజు శ్రీనివాస చారి,యాస గోవర్ధన్ రెడ్డి కాలనీ వాసులు తవిటీ వెంకన్న,పంజాల కాశినాథ్,కోరే అశోక్,మూరారిశెట్టి సందీప్,మజ్జిగ శ్రీశైలం, మొగిలిపాక శ్యామ్,మరాఠీ శ్రీశైలం,మల్గ క్రాంతి, లోడి నిఖిల్, పంజాల వివేకానంద,తొండల అనిల్,కోరే మహేష్, బండారి నాగరాజు,పంజాల రాజు,నాతి వినయ్, లోడి మహేష్,మరాఠీ శివ,కోరే గణేష్,లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు



# బ్రాహ్మణపల్లి గ్రామంలో మినీ క్రిస్మస్ వేడుకలు

*గుండాల డిసెంబర్ 14 ప్రభాతవార్త :*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మినీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్ కోల జాన్స్ మార్క్ ఆధ్వర్యంలో ఏసుప్రభు జన్మదిన వేడుకలను శనివారము బ్రాహ్మణపల్లి చర్చిలో నిర్వహించారు. ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా జాన్ మార్క్ మాట్లాడుతూ మానవులందరూ ఏసుప్రభు మార్గంలో నడిచినట్లయితే వారికి పుణ్యం కలుగుతుందని కొనియాడారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లను, చీరలను ,లుంగీలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ముత్యం సోమయ్య ,ముత్యం అంజమ్మ, ముత్యం గోపాల్, సంపూర్ణ, పాస్టర్ సురేష్, గ్రామ ప్రజలు ఉట్ల భిక్ష ,పెండం సత్యనారాయణ ,రాపోలు అశోక్, తదితరులుపాల్గొన్నారు.




# విద్యకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన అరుణ్

*నేరేడుచర్ల డిసెంబర్ 14 ప్రభాతవార్త*

రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబంలో జన్మించిన ఎలుక అరుణ్ మొదటి ఉద్యోగం సాధించి విద్యకు పేదరికం అడ్డు కాదని నిరూపి ంచా డు,నేరేడుచర్ల మండలంపెంచికల్ దిన్న గ్రావ ౹ానికి చెందిన ఎలుక సైదులు రాధ లు ఎంతో కష్టపడుతూ కులవృ త్తితో పాటు,కూలి నాలి చేసుక ంటూ కుమారుడు ఎలుక అరుణ్ ను చది వించారు. తల్లిదండ్రుల కష్టాన్ని, నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పట్టుదలతో, కృషితో, కష్టపడి తొలి ప్రయత్నం లోనే సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సంస్థలో ఉద్యోగం సాధించి తన విజయానికి పేదరికం అడ్డు కాదని కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమే అని నిరూపించాడు, అరుణ్ ఒకటి నుండి ఏడవ తరగతి వరకు పెంచికలదిన్నె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 8 నుండి పదవ తరగతి వరకు నేరేడుచర్ల లోని అంజలి స్కూల్లో డిప్లమా పాలిటెక్నికల్ నల్లగొండలోని ప్రభుత్వ కళాశాలలో, బీటెక్ మల్లారెడ్డి కళాశాల మేడ్చల్ లో విద్యనభ్యసించాడు,సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ లో ఉద్యోగం సాధించిన అరుణ్ ను తల్లిదండ్రులను పలువురు అభినందించారు,

## తమకు న్యాయం చేయాలని బాధితులు సబ్ కలెక్టర్‌కు వినతి

*మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డలోని సర్వేనెం: 60,61లో ఇంటిప్లాట్లను ఐదేళ్ల క్రితం కొనుగోలు చేశామని, తమకు న్యాయం చేయాలని కోరుతూ పెద్ద సంఖ్యలో మహిళలు, బాధితులు శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు కౌన్సిలర్ రమేష్, మాజీ కౌన్సిలర్ బంటు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకుడు కోల వెంకన్నముదిరాజ్‌లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఐదేళ్ల క్రితం ఇంటి నిర్మాణ కోసం కొనుగోలు చేసినభూమిని ప్రభుత్వ భూమి అని పత్రిక ద్వారా ప్రకటించే వరకు తమకు తెలియన్నారు. మాదాసు లూర్థరాజు పేరున పాస్‌బుక్ ఉండగా మేము కొనుగోలు చేశామని, భూమి కొనుగోళులు చేసిన వారందరూ పేద వారని, ఇతర గ్రామాల నుండి



బతుకుదెరువు కోసం మిర్యాలగూడకు వచ్చి సొంతంగా ఇళ్లను నిర్మించుకుందామని సర్వే నెం:60,61లో ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేశామన్నారు. మా స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లను ఇప్పించాలని సబ్ కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, జానీపాషా, వెంకటేశ్వర్లు, నాగారాజు, తిరుపతయ్య, మోహన్, షకీల్, అహ్మద్, సైదులు, సతీష్, లక్ష్మమ్మ, నాగమణి, సైదమ్మ, నాగార్జున, నగేష్, ఫర్వీన్, సరిత, రత్నకుమారి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. డిసెంబర్ 14 ప్రభాతవార్త.*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచుల క్ష్మి సమేత శ్రీ లక్ష్మీనర సిం హస్వామి నిత్య కళ్యాణం అర ్చకులు మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు జరిగాయి స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు విజయ్ కుమార్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ అర్చకులు పద్మనాభచార్యులు రామాచార్యులు లక్ష్మీనరసింహామూర్తి బద్రి నారాయణ చార్యులు ఆలయ సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

*మేళ్లచెరువు డిసెంబర్ 14 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెం కటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామాలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహ స్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు. హారతులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర ్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కా ర్యక్రమాల్లో నరగిరినాథుని , సు దర్శన ం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణవ ాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామ చంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనా ్నరు.

## అంజిరెడ్డి మృతి బాధాకరం

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబరు14, ప్రభాతవార్త:*

సారెడ్డి అంజిరెడ్డి మృతి బాధాకరమని హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే , బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు , మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన వేంకటేశ్వరస్వామి దేవాలయ మాజీ ఛైర్మన్ సారెడ్డి అంజిరెడ్డి అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు. శనివారం వేపాలసింగారం గ్రామంలో నిర్వహించిన సంతాపసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . ఈ సంధర్భంగా అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంభ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి అంజిరెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో

## అయ్యప్ప స్వామి సన్నాదానంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా శనివారం దుర్గాబాబు, జై గణేష్‌బాబు, శివదుర్గ ప్రసాద్, పాపా నాయుడు, ఊడుగు శ్రీకాంత్, కొయాడకాడి అనురాధ-మహేష్ దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

*రాజపేట డిసెంబర్ 14 ప్రభాతవార్త*

రాజపేట మండలం రేణికుంట గ్రామంలో 13 రోజుల క్రితం మరణించిన పేద కుటుంబానికి చెందిన బర్ల బాల నర్సయ్య కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో బాల నరసయ్య గాయపడి మృతి చెందగా,15 నెలల క్రితం బాల నరసయ్య భార్య రేణుక మృతి చెందింది. బాల నర్సయ్య మృతితో పిల్లలు అనాధలుగా మారారు. బాలనర్సయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూతురు నికిషా కొడుకు సాత్విక్ లు తల్లిదండ్రులను కోల్పోయారు. అనాథలుగా మిగిలారు. తల్లి తండ్రి ఇద్దరు లేరు వారి నానమ్మ గురువమ్మ ఉన్నప్పటికీ ఆమె వయోభారంతో ఇబ్బందిపడుతుంది. ఆమెకు 78 సంవత్సరాలు ఇప్పుడు ఆ ఇద్దరి పిల్లల్ని చూసుకునే పరిస్థితిలో లేదు ఆ ఇద్దరు పిల్లలు ఆమెను చూసుకునే దుస్థితి ఆ పిల్లలది వారిని చూసి చలించిన తీన్మార్ మల్లన్న గారు తక్షణసాయంగా 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆ పిల్లలను హాస్టల్స్ లో చదివించడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్, సేవాదళ్ యాదాద్రి బ్లాక్ అధ్యక్షులు రంగా ఆంజనేయులు గౌడ్, మండల నాయకులు సదానందం, రావుల హరిబాబు, బొద్దుల స్వామి, పోసుగొండ మధు, రంగ రాములు, పోసుగొండ ఉపేందర్, దయ్యాల వెంకటేశం, బండి శ్రీశైలం, రంగళ్ళ మాతయ్య, సంఘీ యాదగిరి, కొంగరి శ్రీహరి, ఇతర గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






## నేడు మిర్యాలగూడలో గ్రూప్-2 పరీక్షలు..ఏర్పాట్లు పూర్తి

### -28 పరీక్ష కేంద్రాలు..7,942మంది అభ్యర్థులు హాజరు

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

*మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15,16 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణం,మండలంలోని 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారా య ం ణ్ అ మి ం త్ వ ా ల ె ం ప ా టి తెలిపారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షలకు 7,942 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. 28 కేంద్రాల్లో 4 రూట్లుగా విభజించడం జరిగిందని, టూటౌన్ పోలీస్‌స్టేషన్లో పరీక్ష పత్రాల కోసం స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్‌సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అఫీసర్, అబ్జర్వర్లను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకంచేసినట్లు తెలిపారు. ఈనెల 15న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12:30గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3గంటల నుండి 5:30 గంటల పేపర్-2 ఉంటుందన్నారు. అన్ని కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకుఅన్ని మౌలిక సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అయన వెంట తహాశీల్ధార్ హరిబాబులున్నారు.

## గరిష్ట ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

### -జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

*మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



ఎరువుల దుకాణదారులు నాణ ్యమైన ఎరువులను గరిష్ట ధరల కంటే అధిక ధరలక విక్ర యిస్తే శాఖపరమైన చర్యలు త్పవని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. శని వారం మిర్యాలగూడ మండలం లోని ఎరు వుల దుకాణాన్నిఅకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమల్లిఖార్జున అగ్రో కెమికల్స్, నల్లగొండ అగ్రోస్ లిమిటెడ్,మిర్యాలగూడ రైతు మిత్ర ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ తదితర షాపులను తనిఖీ చేసి నమూనాలు సేకరించి పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కుపంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఏడిఏ వేణుగోపాల్, కేతేపల్లి మండల వ్యవసాయాధికారి పురుషోత్తం,మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, మిర్యాలగూడ ఎఇఒ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అందుబాటులో ఉన్న, ఎరువులు, విత్తనాలను వినియోగించుకోవాలి

*:మాడుగులపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త :*

ఉమ్మడి వేములపల్లి మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) లో,అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలను, రైతులు వినియోగించుకోగలరని, వేములపల్లి, (పిఏసిఎస్) ఛైర్మన్ జడ రాములు యాదవ్ కోరారు,రైతులు తమ, తమ ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్ జీరాక్స్ లను వెంట తెచ్చుకొని,ఎరువులు, విత్తనాలను తీసుకోగలరని, ఎరువుల వివరాలు,, 1) యూరియా రేటు 266/2)డిఏపి 1350/3)స్పిక్ 20:20:20 013,1160/4)ఐ పి ఎల్ 20:20:013, 1090/5)14:35:14 , 1700/6)ఫోటాష్ (ఎమ్ ఓ పి ) 1550/7) జిప్స మ్ 400/ గాను, విత్తనాలు 1)ఎమ్ టీ యు 1010(25 కిలోలు ) 995/2)కే ఎన్ ఎమ్ 118 (25 కిలోలు )995/ రూపాయలు ధర ఉన్నట్లు గాను, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

.మోతె..డిసెంబరు14 ప్రభాతవార్త.

..మండలంలోని మామిళ్ళగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కోడే వాసు ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సూర్యాపేట సౌజన్యంతో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ సూర్యాపేట చైర్మన్ మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ , ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉప్పుల రాజేంద్రప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యుల తో కలిసి ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన 410 మంది హాజరు కాగా వారిని పరీక్ష చేసిన అనంతరం వారి లో 25 మంది కి ఆపరేషన్ చేయాలని వైద్యులు వెల్లడించారు. రోగులకు ఉచితంగా మందులు ,ఐ డ్రాప్స్, కళ్లజోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా కోడేవాసు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సూర్యాపేట వారికి, శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల యాజ మాన్యానికి,



సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కంటి వైద్య శిబిరం నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందించిన కోడే వాసు కు సమీప గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమం లో జోన్ చైర్ పర్సన్ లక్ష్మీ కాంతారావు, స్పందన క్లబ్ అధ్యకుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు ఉన్నం సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ బయ్యా నారాయణ, పాఠశాల కరస్పాండెంట్ జానిమియ, ప్రిన్సిపల్ సఫియా, పాఠశాల డీన్ మహమ్మద్ అజారుద్దీన్, డైరెక్టర్ సయ్యద్ మియా, కోడే హరిబాబు, మాజీ సర్పంచ్ ఏపూరి వీరస్వామి, కోటిరెడ్డి, ఉపాధ్యాయులు సైదులు, నరసయ్య, మల్లేష్, రమేష్, రేష్మ,శారద,వెంకన్న, నవ్య, వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండల కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

తుంగతుర్తి. డిసెంబర్ 14. ప్రభాతవార్త

తుంగతుర్తి మండల కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం మండల కేంద్రంలోని రిటైర్డ్ పెన్షనర్ భవనంలోఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అబ్జర్వర్ భూలోకరావు. కర్త యాలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ ఎన్నిక కోసం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి 50 మందికి పైగా పాల్గొన్నార నీ అన్నారు తుంగతుర్తి కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా గుడిపాటి సైదులు. ప్రధాన కార్యదర్శిగా గాజుల యాదగిరి. చైర్మన్గా పెదబైన అజయ్. ఉపాధ్యక్షు లుగా ఎల్లబోయిన బిక్షం. బొంకూరు జలంధర్. మహిళా ఉపాధ్యక్షులు రాలిగా వీరబోయిన మల్లికా. గౌరవ అధ్యక్షులుగా అబ్బ గాని సత్యనారాయణ. మధ్యల నరసయ్య. మల్లెపాక సాయిబాబా.



కోశాధికారిగా కొండగడుపుల యాకయ్య. ఆర్గనైజింగ్ సెక్రటరీగా చింతకుంట్ల అంబేద్కర్. జాయింట్ సెక్రటరీగా గాజుల రవి. బొంకూరి శ్యాంసుందర్. ఆకారపు భాస్కర్. చిటిపాక మహేష్. కార్యవర్గ సభ్యులుగా పులి బుజ్జి యాకయ్య. కే అశోక్. ఎస్కే అన్వర్లు ఎంపికయ్యారు అనంతరం వీరిని ఘనంగా శాలువాలతో సన్మానించారు తుంగతుర్తి మండల స్థాయిలో జరిగే కబడ్డీ అసోసియేషన్ కు సంబంధించి సంపూర్ణ అధికారాలు. బాధ్యతలు అప్పగించారు. వీరి యొక్క పదవీకాలం నాలుగు సంవత్సరాలు ఉంటుందని అబ్జర్వర్లు భూలోకరావు. కర్తమయ్యే తెలిపారు

## విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

తుంగతుర్తి.డిసెంబర్14. ప్రభాతవార్త



గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెస్ చార్జీలను. కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత ముఖ్యమంత్రి దేనని రాష్ట్ర రైతు కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్. రాష్ట్ర జూ పార్క్ డైరెక్టర్. సునీల్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన మెనూ పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి.విద్యార్థుల తల్లిదండ్రులతోకలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాలు అంటే ప్రతిభకు కేంద్రాలని విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు పాఠశాల పరిసరాలను వంటగదిని. కూరగాయల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నీటి కొరత ఉందని కొన్ని సమస్యలను చెవిటి వెంకన్న యాదవ్ దృష్టికి తీసుకురాగా రెండు రోజులలో నీటి కొరతను తీర్చేందుకు బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల పగడా అనురాధ కిషన్ రావు.పాఠశాల అధ్యక్షుడు పోలేపాక రామచంద్రు.మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్. నల్లు రామచంద్రారెడ్డి.ఉప్పుల రాంబాబు. రుద్ర రామ చంద్రు.గుండ గాని మహేందర్. అనూక్.కలకోట్ల మల్లేష్. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సత్కరించిన ఉద్యమ కారుడు సిద్దయ్య.

రాజాపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రానికి శనివారం వచ్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తొలి మలి విడత తెలం గాణ ఉద్యమకారుడు పుల్లం గారి సిద్దయ్య శాలువాతో సత్కరిం చారు. ఈ సం దర్భంగా తీన్మార్ మల్లన్న కృతజ్ఞతలు తెలిపారు.

## పేద యువతి వివాహానికి ఆర ఎంజీఎఫ్ ఫౌండేషన్ రూ 15 వేల ఆర్థిక సాయం

హుజూర్ నగర్ టౌన్,డిసెంబర్ 14, ప్రభాత వార్త :

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబం కు చెందిన పంగ తిరుపతమ్మ కూతురు రమ్య వివాహానికి ఎంజీఎఫ్ ఫౌండేషన్ తరపున రూ 15 వేల ఆర్థిక సాయం ను మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,కౌన్సిలర్ జక్కుల వీరయ్య ఎంజీఎఫ్ సంస్థ మేనేజర్ పొల్దెలి నరేశ్ లు శనివారం మున్సిపాలిటీలో అంద అందచేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కోస సంపత్ రెడ్డి, కౌన్సిలర్ జక్కుల వీరయ్యలు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఎంజీఎఫ్ సంస్థ ఆర్థిక సహాయం అందిస్తుండడం పట్ల అభినందనలు తెలిపారుకౌన్సిలర్ లు గుండా ఫణి కుమారి, యడ్ల విజయ్ , వీర్లపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## కోకాపేటకు బయలుదేరిన బహదూర్ పేట కురుమలు

ఆలేరు డిసెంబర్ 14 ప్రభాతవార్త



హైదరాబాద్ కోకాపేట లో జరిగే దొడ్డి కొమురయ్య భవన ప్రారంభోత్స వానికి ఆలేరు పట్టణం బహదూర్ పేట కు చెందిన కురుమ సంఘం నాయకులు శనివారం బయలుదేరి వెళ్లారు బయలుదేరి వెళ్లిన వారిలో కురుమ సంఘం అధ్యక్షులు బీదని కొమురయ్య ,పూజారి కుళ్ళ సత్తయ్య, మాజీ కురుమ సంఘం అధ్యక్షులు కుళ్ళ సిద్దులు, వట్టిపల్లి సిద్ధిరాజు,లక్ష్మణ్, కుళ్ళ జహంగీర్,రాంనర్సయ్య, కర్రే యాదగిరి తదితరులు ఉన్నారు

## సూర్యాపేట వార్త

## కల్లుగీత కార్మికునికి పరామర్శ

మోతె.. డిసెంబర్14,ప్రభాతవార్త.



..మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన గునగంటి వీరసా్వామి ఇటీవలే తాటిచెట్టు పై నుం డి కిందపడి గాయాలు కావడంతో ఆసు పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన వీరస్వామి నివాసానికి నివాసంలో శనివారం కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు గౌడ్ పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బోడపట్ల జయమ్మ, మండల ప్రధాన కార్యదర్శి బట్టిపల్లి నాగ మల్లయ్య, మామిడి సతీష్ , బోడ పట్ల వీరభద్రం, బోడపట్ల చిన్ని, గునగంటి కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నాగారం డిసెంబర్ 14 ప్రభాతవార్త



హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజ నాన్ని అందించాలని ఎంపీడీవో కే మారయ్య అన్నారు. శనివారం నాగారం మండల కేంద్ర౦లోని ఎస్ సి హాస్టల్లో ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలి ప్రభుత్వ అందిస్తున్న మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని చెప్పారు. అనంతరం వంటగది కూరగాయలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి జి చంద్రశేఖర్ సిబ్బంది ఉన్నారు.

## యదార్థ సంఘటనకు చలించి తయారుచేసిన ప్రాజెక్టురాష్ట్రస్థాయిప్రదర్శనకు అవకాశం.

రాజాపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఇద్దరి ప్రాణాలను బలిగొన్న కల్వర్టు దృష్టిలో పెట్టుకొని, రాజపేట మండలంలో జరిగిన యదార్థ సంఘటన పునరావృతం కాకుండా తయారుచేసి ప్రదర్శించిన ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో బహుమతి పొందడమే కాకుండా రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక అయింది. యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో రెండు రోజులపాటు జరిగిన సైన్స్ ఫెయిర్ లో రాజపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థి బోళ్ల సంజయ్ రెడ్డి ప్రదర్శించిన ప్రాజెక్టుకు అందరి ప్రశంసలతో పాటు జిల్లాస్థాయి బహుమతి దక్కించుకుంది. సైన్స్ టీచర్ ఇప్ప సంజీవులు సహకారంతో తయారు చేసిన వ్యక్తి ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయి ప్రజలకు ప్రదర్శనకు కూడా ఎంపిక అయింది. ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత వివరాలు తెలుపుతూ ఉపాధ్యాయులు ఇప్ప సంజీవులు విద్యార్థి బోళ్ల సంజీవరెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. ఇది రైన్ డ్రాప్ తో పనిచేస్తుందని కల్వర్టుపై నీటి ప్రవాహం ఎక్కువైనపుడు ప్రమాదకర సూచికంగా ఎర్ర బల్బు వెలుగుతోందని ఉపాధ్యాయులు ఇప్ప సంజీవులు చెప్పారు. అప్పుడు ప్రవాహం దాటవద్దని చెప్పారు. ఇలాంటి పరికరం ఏర్పాటుతో కల్వర్టులు దాటేటప్పుడు ప్రమాదాలు జరగవని ఆయన వివరించారు.



## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

*రాజపేట డిసెంబర్ 14 ప్రభాతవార్త*

విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని పట్టబద్ధుల వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో శనివారం జరిగిన నూతన మెనూ ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 40 మెస్ చార్జీలు పెంచి విద్యార్థులకు పోషక ఆహారం అందించాలని ఉద్దేశంతో కొత్త మెనును రూపొందించారు. దానిలో భాగంగానే ఈ కార్యక్రమానికి మల్లన్న ముఖ్యఅతిథిగా విచ్చేసి మెనూ ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ మల్లన్న మాట్లాడుతూ మరిన్ని వనరులు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. తరగతి గదులను, వసతి గృహం, డైనింగ్ హాల్ మరియు నిత్యవసర వస్తువులను స్వయంగా పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. తరువాత అయన పిల్లలతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాజపేట గురుకుల పాఠశాలకి 1500 లీటర్ల కెపాసిటీ గల ఒక వాటర్ ప్లాంట్ ను క్షణమే మంజూరు చేశారు. ఎమ్మెల్సీ మల్లన్న నూతన మెనును పరిశీలించి



దానిని తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. ఇక్కడి వనరులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని దానికి ప్రభుత్వం మీకు ఎల్లవేళలా మీ వెంట ఉంటుందని చెప్పారు. కబడ్డీ క్రీడాకారులతో కూడా ముచ్చటించారు. వారికి కూడా మరిన్ని వసతులు కల్పించడానికి ప్రయత్నిస్తాను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ తో పాటు మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణి, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఏ.ఎస్.ఐ ప్రకాష్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రమేష్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మా లోతు విఠల్ నాయక్, ఇంజ నరేష్, బొడ్డుల నగేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు గౌరవ వందనం చేసారు. కళాశాల ఆవరణలోనిసరస్వతి విగ్రహానికి పూలమాల వేశారు.




## మెస్ ,కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభించిన మండల స్పెషల్ ఆఫీసర్

*తుర్కపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం మా దాపూర్ గ్రామంలోని ఎస్టి వసతి గృహంలో డైట్ కాస్మెటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ ప్రారం భించారు. ఈ సందర్భంగా వసతి గృహం పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి బగారా రైస్, చికెన్ కర్రీ తో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాల విద్యార్థులకు 40 డైట్, 200 కాస్మోనిక్స్ చార్జీలను పెంచిందని కామన్ డైట్ మెనూ శనివారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహుల్, హాస్టల్ వార్డెన్ స్వరాజ్యం, హాస్టల్ విద్యార్థులు, పాల్గొన్నారు

## యాదాద్రి రియాల్టర్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట పట్టణంలో యాదగిరి పల్లి శివాలయం ముందు యాదాద్రి రియాల్టర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ... రాష్ట్రం లోని పలు రియాల్టర్ ల సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడమే కాకుండా ఏజెంట్ల సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, అలాగే మా యొక్క ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపార అభివృద్ధి కోసం పాటుపడతామని అన్నారు. వీటీడీఏ వల్ల జరిగినటువంటి నష్టాలను గతంలో సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, జిపి లేవట్లను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కళ్లెం కృష్ణ , ఆరే శంకర్ ,కోశాధికారి కోడూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి రేకల రాజు, ఉపాధ్యక్షులు పాపట్ల నరహరి భీమ గాని నరసింహా గౌడ్ ,శ్రీరామ్మూర్తి ,బందారపు, మల్లేష్ గౌడ్ ,కోల వెంకటేష్ గౌడ్ , పసుల శీను ,గణేష్ , బలరాం ,చంద్రమోళి ,నరేందర్, మల్లేష్ ,గిరి ,నాగరాజు ,సదానందం .ఇంకా పలువురు రియల్టర్లు పాల్గొనడం జరిగింది.

## డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్లఅయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:*

సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తూ, భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు, ప్రతిరోజు విద్యార్థులకు వైద్యం ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు.

## పట్టభద్రులకు గురుకుల పాఠశాల మ్యూజిక్ టీచర్లకు డీఎస్సీలో అవకాశం కల్పించాలి

*తుర్కపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



పట్టభద్రులకు గురుకుల పాఠశాల మ్యూజిక్ టీచర్లకు డీఎస్సీ లో అవకాశం కల్పించాలని తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన యూనివర్సిటీ విద్యార్థి కరుణాకర్ అన్నారు .శనివారం తెలంగాణ రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, శాసనమండలి సభ్యుడు కోదండరామ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎంఎ, ఎం పి ఏ జానపద, వివిధ కళల శాఖల్లో పీజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ నియామకాల్లో జాబ్ క్యాలెండర్ ప్రకారం రాబోవు డీఎస్సీ నోటిఫికేషన్ లో మ్యూజిక్ టీచర్గా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు నల్ల మహేందర్, పొన్నాల విష్ణు, స్వామి, రాజు, మాడుగుల వెంకట్ సామ్రాట్ పాల్గొన్నారు

## కోకాపేటకు బయలుదేరిన కురుమ సంఘం నాయకులు

*మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 14*



హైదరాబాద్ కోకాపేట లో జరిగే దొడ్డి కొమురయ్య భవన ప్రారంభోత్సవానికి మండల కేంద్రానికి చెందిన కురుమ సంఘం అధ్యక్షులు బాల్దా సిద్ధులు ఆధ్వర్యంలో శనివారం బయల ుదేరారు బయలుదేరి వెళ్లిన వారిలో మోటే అంజయ్య, బాల్ద లింగం, శ్రీనివాస్, భాస్కర్, శ్రీను, బాలరాజు, అశోక్, మల్గ వెంకటేష్, మధు, ఇస్తారి, రవీందర్, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయికి వీరారెడ్డిపల్లి విద్యార్థుల ఎంపిక

*తుర్కపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

భువనగిరి మండలం రాయగిరి గ్రామంలోని విద్యా జ్యోతి హై స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు అక్షర, అమ్ములు, అర్చనలు నిర్వహించిన ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు. ప్రదర్శనలో బహుళ ప్రయోజని రసాయన రహిత క్లీనర్ ను తయారు చేసి ప్రదర్శించారు. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే మనం ప్రతిరోజు జీవితంలో ఇల్లు తుడవడానికి, టాయిలెట్స్ కడగడానికి, హ్యాండ్ వాష్ చేయడానికి, కిచెన్ ఉడవడానికి, మార్కెట్లో దొరికే వివిధ రకాల రసాయనాలతో కూడిన క్లీనర్లను వాడుతున్నామని దీనివలన ఆరోగ్య సమస్యలైన ఎలర్జీ, శ్వాస సమస్యలు, క్యాన్సర్ లాంటి వ్యాధులతో పాటు నీరు, పర్యావరణం కలుషితమవుతున్నాయని అన్నారు. దీనికి బదులు బహుళ ప్రయోజని రసాయన రహిత క్లీనర్ ను వాడితే ఆరోగ్యం, పర్యావరణం సుస్థిరాభివృద్ధి ని కూడా కాపాడవచ్చు అని తెలిపారు. క్లీనర్ ని బెల్లము, సిట్రస్, ఫలాల తొక్కలు, గులాబీ పూల రెక్కలు, కర్పూరంతో తయారుచేసి, ఈ ప్రదర్శనలో ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతికి ఎంపికయ్యారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు .రాబోవు కాలంలో మరిన్ని ప్రదర్శనలు చేసి జాతీయస్థాయిలో అవార్డులు పొందాలని ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,జరీనా బేగం, గీత, బిక్కం సాహెబ్, వసంత ,కచ్చి గళ్ళ మల్లేశం ,విజయ్ కుమార్ ఆకాంక్షించారు



## మంత్రి సీతక్క శంకుస్థాపన చేసిన శిలాఫలకం నేలరాలింది

*కొత్తగూడ డిసెంబర్ 14 ప్రభాతవార్త*

: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ విభాగము శ్రీమతి డా,,దనసరి అన్నసూయ సీతక్క పంచాయతిరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు డిసెంబర్ 26122023 రోజున శంఖుస్థాపన చేయగా మండలం లోని కొత్తపల్లి క్రాస్ రోడ్డు నుండి ఓటాయి రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణం కు నిధులు రూ.6 కోట్ల 9 లక్షలు రోడ్డు పనులు ప్రారంభం కాక ముందే శంకుస్థాపన శిలాఫలకం కూలిపోవడం జరిగింది. రోడ్ల పనులు మొదలుకాకముందుకే నాణ్యతలేని శంకుస్థాపన శిలాఫలకం కింద పడిపోగా ఇలా అయితే ఇక రోడ్ల నాణ్యత ఎలా ఉంటుందో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంత మండలాలలో కొన్ని చోట్ల రోడ్లు మరియు బ్రిడ్జిలు అసంపూర్తిగా మిగిలి ఉండటం నాణ్యత లో పాలు కలిగి ఉండటం గమ నాంం. ఇది ఇలా ఉం డగా మరికొందరు ఎవ ర న్నా ఉద్దేశపూ ర్వకంగా కూలగొట్టారా అని చర్చలు సాగు తున్నాయి.



## నూతన మెనూ ను లాంచింగ్ చేసిన ఐఏఎస్ అధికారి

*ఆలేరు డిసెంబర్ 14 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణ కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే ఎం జె పి టి బి సి డబ్ల్యు ఆర్ స్కూల్, జూనియర్ కాలేజీ నూతన మెనూ లాంచింగ్ ను ఐఏఎస్ అధికారి టి ఎస్ పి డి సి సి ఎల్ సి ఎం డి ముషరాఫ్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ ఎన మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాల విద్యార్థులకు 40 శాతం డైట్, 200 కాస్మోటిక్స్ చార్జీలను పెంచిందని తెలిపారు పెంచిన నూతన మెనూను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ సురేఖ, ఎస్ ఈ సుదీర్ కుమార్, డి ఈ వెంకటేశ్వర్లు, ఏ డి రాజశేఖర్, ఏ ఈ సైదయ్య, డి ఈ టీ శ్రీనివాస్ చారీ, ఏ ఈ వెంకటేష్, ఫిజికల్ డైరెక్టర్ గడసంతల భాస్కర్, ఉపాధ్యాయురాలు చింతకింది స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు పత్తి వెంకటేష్, ఇక్కిరి శ్రీనివాస్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## క్రైస్తవుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*

క్రైస్తవుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని వర్తక సంఘం భవనంలో యునైటెడ్ క్రిస్టియన్ మైనారిటీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హుజూర్ నగర్ నియోజక వర్గ అధ్యక్షుడు శామ్యూల్ గుండు పాస్టర్ల సంఘం అద్వర్యములో ఘనముగా జరిగిన సెమీ క్రిస్టమస్ వేడుకలలో క్రిస్మస్ కేక్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లోని అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుంద న్నారు. నియోజకవర్గ కేంద్రంలో క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్ కోసం స్థలం, నిధులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అందించడం జరిగిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నారని కొనియాడా రు. బిషప్ ఎస్. నెహెమ్య రావు మాట్లాడుతూ యేసుక్రీస్తు



లోకమునకు రక్షకుడిగా అవతరించినది మానవాళిని కాపాడేందుకే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రంజిత్ గౌడ్, అయోధ్య, శివ,రవీందర్ సూర్యాపేట జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షులు పాస్టర్ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ సైమన్, డేవిడ్ రాజు రాంబాబు, యం.సామ్యూ ల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ యెహోశాపతు, వైస్ ప్రెసిడెంట్ దాసు బాబు,ప్రధాన కార్యదర్శి జాన్ పాల్ రామినేని, ట్రెజరరీ ప్రభుదాస్,జీవన్ కుమార్, సైదా నాయక్, పౌల్ రాజు, ఎస్.ప్రసాద్, రూబేను సన్ తదితర పాస్టర్లు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీల అమలులో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం

## సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ ప్రభుత్వ తప్పిదమే

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*

ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని టిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజలకు, తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ పక్క ఇండ్లు అని చెప్పి ఇంతవరకు అందించలేదన్నారు.రైతు భరోసా, రైతు బంధు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అన్నారు. వృద్ధులకు 4000, మహిళలకు 2500 పెన్షన్ పెంపు, విద్యార్థినిలకు స్కూటీలు, ఏటీఎం కార్డులు వంటి హామీలన్నీ అమలు చేయడంలో వైఫల్యం చెందింది నిజం కాదా అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ప్రశ్నించారు. సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు చేయడం ప్రభుత్వం చేసిన తప్పుగా అభివర్ణించారు. ఉద్యమ సమయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాజకీయ కక్షతో మార్చి దొంగ నాటకాలకు తెరలేపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. త్వరలోనే హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో బతుకమ్మను చేత కూలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. విగ్రహం ఏర్పాటును అడ్డుకోవడానికి ఎవరు వస్తారో రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీకి తెలిసిందొకటే ప్రశ్నిస్తే అరెస్టు చేయడం తప్ప ఆత్మ విమర్శ



చేసుకోవడం చేతకావడం లేదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ప్రాణాలు పోతుంటే చలించలేని చేతగాని ప్రభుత్వం అన్నారు సీఎం రేవంత్ రెడ్డి సూట్ కేస్ బ్యాగుల రెడ్డి గా పేరు మారుస్తున్నామని అన్నారు. ఆయన చెప్పిన హామీలు ఏవి అమలు కాలేదని వారి ఎన్నికల హామీలను ప్రతి నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు సంతకాలు చేసిన పత్రాలతో ముఖ్యమంత్రికి పంపుతున్నా మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని పార్టీ అధినేత సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, అప్పిరెడ్డి, కడియాల వెంకటరెడ్డి,అబ్దుల్ నబీ, పచ్చిపాల ఉపేందర్, అలీ,బాలాజీ నాయక్, నగేష్ రాథోడ్. ములకలపల్లి రాంబాబు. కస్తాల రామకృష్ణ,రాగి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## కష్టజీవులకు అండగా కమ్యూనిస్టులు

*గరిడేపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త*

దేశంలో కష్టజీవులకు కార్మికులకు అండగా నిలిచేది కమ్యూనిస్టు పార్టీలే అని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండలాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాలకపక్షాలపై నిరంతరం పోరాటాలు చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కేవలం కులం మతం ఆధారంగా పరిపాలన సాగిస్తుందని విమర్శించారు. దీంతో దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మత కలహాలు చెలరేగి సామాన్యులు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఇదే




పరిస్థితి ఉందని మణిపూర్ లో చెలరేగిన మంటలు నేటికీ చల్లారలేదు అనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దేశంలో లౌకిక శక్తులు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు అన్ని వర్గాల ప్రజలను ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు బిల్లా కనకయ్య, ఆంజనేయులు, లింగరాజు, విజయ్ కుమార్, సత్యనారాయణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు

# రాజీతోనే ఏ సమస్యకైనా సరైన పరిష్కారం

*హుజూర్నగర్టౌన్ డిసెంబర్ 14 ప్రభాతవార్త*

వివాదాల పరిష్కారంలో రాజీతోనే ఏ సమస్యకైనా సరైన న్యాయం లభిస్తుందని హుజూర్నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్కుమార్ అన్నారు. శనివారం స్థా నిక న్యాయస్థానాల ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్లో ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాలు తీర్పులు అమలు చేయడానికి న్యాయ శా స్త్రాల్లో పేర్కొన్న విధంగా వాది ప్రతివాది వాదనలు విని చట్టప్రకారం తీర్పులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కానీ ప్రస్తుతం తీర్పులు ఈ విధంగా ఇచ్చే విష యంలో కాలయాపన జరిగి నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని దీనివల్ల ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. క్రిమినల్, సివిల్ వివాదాల్లో వాది ప్రతివాది రాజీ మార్గంలో ఆలోచన చేసి అంగీకరిస్తే సమస్య పరిష్కారం జరుగుతుందన్నారు. దీని వల్ల ఇరువురికి న్యాయం జరిగినట్లుగా భావించవ చ్చున్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని కొన్ని ఘర్షణల వల్ల క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలుగా మారి ప్రభుత్వ ఉద్యోగాలకు, వీసా, పాస్ పోర్ట్ పొందే విషయంలో ఎన్నో సమస్యలు వస్తున్న విషయం తెలుసుకోవాలన్నారు. భార్య- భర్తల మధ్య, కుటుంబ సభ్యుల మధ్య, వ్యాపారుల మధ్య వ చ్చిన విభేధాలను శాంతియుతంగా పరిష్కరించుకుంటే అన్ని సమస్యలు దూరమవుతాయని అన్నారు. అనంతరం 1700 క్రిమినల్ కేసులు, 8 సివిల్ కేసులను పరిష్కరించడం ద్వారా వచ్చిన రూ.15 లక్షలు, బ్యాంకులకు కట్టవలసిన బకాయిలు




రూ.35 వేలు జరిమానా చెల్లింపులు నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ సీనియ ర్ న్యాయవాది కాలువ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి బాణోతు సురేష్కుమార్, సభ్యులు జుట్టుకొండ సత్యనారాయణ,శం కర్ నాయక్, నారాయణరెడ్డి, కొట్టు సురేష్, ఎం.ఎస్.రాఘవరావులతోపాటు న్యాయవాదులు ఉప్పల గోపాలకృష్ణమూర్తి, వెంకటేష్ నాయక్, ఉదారి యాదగిరి,మోహన్, లతీఫ్, నాగరాజు, బుడిగె నరేష్, వట్టికూటి అంజయ్య, చెనగాని యాదగిరి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది శ్యామ్కుమార్, సుశీల, రవి, సంధ్య,నయి ం, పారా లీగల్ వాలంటీర్లు, రెవిన్యూ, పోలీస్, టెలికాం, బ్యాంకుల అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## పెంచిన డైట్ చార్జీలతో మెరుగైన విద్యను అభ్యసించాలి

*నేరేడుచర్ల డిసెంబర్ 14 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు సంక్షేమ వసతి గృహాలకు



పెంచినడైట్చార్జీలతోవిదా ర్థులు ఇంకా మెరుగైనవిద్యను అభ్య సించాలనినేరేడుచర్లసురగి సైదులు అన్నారు, ఆయన శని వారం నేరేడుచర్ల లోని సంక్షేమ వసతి గృహాన్ని తనకి నిర్వహించి విద్యా ర్థులతోకలిసి భోజనం చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజ నము విద్యను అందించడానికి డైట్ చార్జీలు పెంచిందని పేర్కొన్నారు, పెంచిన డైట్ చార్జీల గురించి విద్యార్థులకు వివరించారు, విద్యార్థులు ప్రభుత్వ వసతి గృహాల్లో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసి ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఆయన వెంట తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సంక్షేమ వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

*నేరేడుచర్ల, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు. శనివారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడా రు.ది ్వతీయ శ్రేణిఉద్యోగుల సమ స్యలను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట ్టకోవాలన్నారు.



రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలు చేసుతన్న ప్రభుత్వం సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారిని రెగ్యూలర్ చేయాలని కోరారు. సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు ఆర్. ఉపేందర్, రాహుల్, జి. ఉపేందర్ ఉన్నారు.

## భారతదేశంలో మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ

*మఠంపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమావేశం మఠంపల్లి మండల కేంద్రంలో చాంద్ పాషా అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బెజవాడ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశానికి స్వతంత్రం కావాలని ముందుండి పోరాడింది భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం అని 1925 డిసెంబర్ 26న పారిశ్రామిక పట్టణమైన కాన్పూర్లో మొదటి మహాసభ నిర్వహించుకొని, పార్టీ కార్యక్రమాన్ని రూపొందించుకొని, భవిష్యత్తులో భారత దేశంలో కార్మిక, కర్షక ప్రజాతంత్ర, సమ సమాజ స్థాపన కై నాటినుండి నేటి వరకు అనేక ప్రజాతంత్ర పోరాటాలు నిర్వహించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీది అని పార్టీ ఆర్భవించి 100 సంవత్సరాలు అడుగుపెడుతున్న సందర్భంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 30న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయనకోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా విద్యార్థులు ఎదగాలి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా, భోజనం అందిండమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*చౌటుప్పల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెపు కార్యక్రమాన్ని చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం ఆయన గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండ్ ఎన్.శుభం ప్రకాష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. పాఠశాలకు వచ్చిన ముఖ్య అతిధులకు విద్యార్థినీలు ఘన స్వాగతం పలికారు. పెంచిన మెస్ చార్జీలను తెలుపుతూ ఏర్పాటు చేసిన చార్ట్‌ను, హాండ్ బుక్స్‌ను ఆవిష్కరించారు. అనతంరం హాస్టల్‌లో విద్యార్థినీలు, వారి తల్లిదండ్రులలతో కలిసి సహ భోజనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు వసతి, గురుకులాల్లో మెస్ చార్జీలను పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహారించారన్నారు. వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారంను అందించేందుకు మెస్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. పౌష్టిక ఆహారంను సద్వినియోగం చేసుకుంటూ శారీరక, మానసిక దృఢత్వం కోసం పాటుపడాలన్నారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థినీలను సొంత బిడ్డలుగా ఇక్కడి అధికారులు, సిబ్బంది చూసుకోవాలని, వారికి ఎలాంటి కొరత, అసౌకర్యాలు కలుగకుండా నాణ్యమైన విద్యను అభ్యసించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పౌష్టిక ఆహారం తీసుకున్న తర్వాత చదువు పట్ల శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతుందని, అధ్యాపకుల సూచనలు, ఆడుగు జాడల్లో కృషి, పట్టుదలతో ముందుకు సాగడంతో ఎంచుకున్న లక్ష్యంను సులభంగా సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, డిఇఓ, ఎంఇఓ గురువారావు, ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు, ప్రిన్సిపల్ సరోజమ్మ, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, డా॥కాంటం రాజు, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థినీల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్, 14 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం దాచెపల్లి రాజుగుప్తా-అనిత, రోపిశాత్, ఆకాష్, దాచెపల్లి విజయ్‌గుప్తా,-కావేరి, ఆదిత్య, ఉద్వితల కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, గురుస్వాములు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, అంతటి రాము,, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్, స్వామిదాస్, పాశం కృష్ణ తదితరులున్నారు.

## బెదిరింపులపై ఉన్నతాధికారుకలు ఫిర్యాదు చేశా

### సిహెచ్‌సి సూపరిండెంట్ డా॥ రాజగోపాల్

### ఆస్పత్రి సూపరిండెంట్ పోస్టు కోసమే తనపై తప్పుడు ఆరోపణలు

### గైనకాలజిస్టు డా॥శిల్పను ఎలాంటి వేధింపులకు గురి చేయలేదు

### పోలీసు విచారణలో నిజాలు వెలుగులోకి వస్తాయి

*చౌటుప్పల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

తనను కమ్యూనిటి హెల్త్ సెంటర్ సూపరిండెంట్ పోస్టు నుంచి తప్పుకునేలా బెదింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని సిహెచ్‌సి సూపరిండెంట్ డా॥రాజగోపాల్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చౌటుప్పల్ సివిల్ ఆస్పత్రిలో గత అక్టోబర్ 7వ తేదీన గతంలో సూపరిండెంట్‌గా పనిచేసిన డా॥అలివేలు నుంచి సూపరిండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజు నుంచే తనకు కొంత మంది బెదింపు దోరణిలో ఫోన్లు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుతున్న తరుణంలో గైనకాలజిస్టుగా విధులు నిర్వహిస్తున్న డా॥శిల్ప తరచు విధులకు గైర్హాజర్ అవుతుండటంతో డ్యూటీ డాక్టర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్న వైద్యుల ఫిర్యాదు మేరకు ఆస్పత్రి సూపరిండెంట్‌గా ఇతర వైద్యుల సమక్షంలో డా॥శిల్పతో ఫోన్లో వివరించానన్నారు. ఇదే విషయంను దృష్టిలో పెట్టుకుని గైనకాలజిస్టు డా॥శిల్ప సోదరుడి పేరుతో ఫోన్ చేసి తాను ఒక సివిల్ జడ్జీనని, తమ సోదరి జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని చరవాణిలో బెదిరింపులకు పాల్పడ్డారని, ఇందుకు సంబంధించిన ఆదారాలను తమ శాఖ జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుకలు ఫిర్యాదు చేశానన్నారు. నేను సూపరిండెంట్‌గా విధుల్లో కొనసాగడం జీర్ణించుకోలేక కొంత మంది గైనకాలజిస్టు డా॥శిల్పతో తప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేయించారని, పోలీసు విచారణకు పూర్తిగా సహకరిస్తానని, వాస్తవ వివరాలు పోలీసుల విచారణలో వెల్లడౌతాయన్నారు.

## మెరిట్ లిస్టు ప్రకారంగా ఉద్యోగాలు కేలాయించాలని కలెక్టర్‌కు వినతి

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 14 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కేర్ టేకర్ ఉద్యోగంలో అవకతవకలు జరిగాయని, మెరిట్ లిస్టులో ఉన్న వారిని కాదని అనర్హులకు ఉద్యోగం కేటాయించి రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్న ఎంఇఓ శ్రీనివాస్, కెజిబివి ఎస్ఓ శివరంజనీలపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాదితులు శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు విన్నవించారు. మెరిట్ లిస్టు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా తగు చర్యలు తీసుకుని అక్రమాలకు పాల్పడిన సదరు అధికారులపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

# నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందించడమే ప్రభుత్త్వ లక్ష్యం

### 8 ఏళ్ల తర్వాత డైట్ చార్జీలు, 16 ఏళ్ల తర్వాత కాస్మోటిక్స్ చార్జీల పెంపు

### విద్యార్థుల ఇష్టాలకు తగ్గట్లుగా మెనూ రూపకల్పన

### ఉన్నత ఆశయ సాధన కోసం విద్యార్థులు పాటుపడాలి

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 14 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత వ్ం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు సందర్భంగా సర్వేల్ బాలుర గురుకుల పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు మెనూ చార్టును ప్రారంభించారు. ఎస్ఓపి హ్యాండ్ బుక్‌ను విడుదల చేశారు. వంట గదిని, పాఠశాల పరిసరాలను సందర్శించి పరిశీఇంచారు. కూరగాయలను, సరుకులను పరిశీలించారు. విద్యార్థులు, వారి



తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. సర్వేల్ గురుకులంలో రూ.20 కోట్లతో అత్యాధునిక హంగుళాలతో ఆడిటోరియం, భోజన శాలలను ఏర్పాటు చేశారని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వేల్ పాఠశాలలో చదవిన విద్యార్థులు ఇప్పుడు పెద్ద ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఐఎఎస్, ఐపిఎస్, ఐజిలు, డిజిపిలు, ఇంజనీర్లు, వైద్యులు, ప్రముఖ రాజకీయ నాయకులుగా ఎదిగారని, మీరు సైతం ఉత్తమ క్రమశిక్షణతో ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన భోజనాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ, వసతి గృహాల, రెసిడెన్షియల్ పాఠశాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ఇందులో భాగంగానే 8 ఏళ్ల తర్వాత మెస్, 16 ఏళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలను పెంచిందన్నారు. డైట్ చార్జీలను పెంచడం మూలంగా విద్యార్థుల ఇష్టాలకు అనుగుణంగా మెనూని రూపొదంఇంచిందన్నారు. అన్ని సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తోందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. మంచి ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ ఏడాది సైతం నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెకంటేశం, తహశీలా్ర్దర్లు కృష్ణ, హరిక్రిష్ణ, మండల ప్రత్యేక అధికారి జయపాల్‌రెడ్డి, గురుకుల విద్యాలయ సంస్థ డిప్యూటీ సెక్రటరీ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## అందోజు నర్సింహాచారికి జ్యోతిష్య శివరోమణి పురస్కారం

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 14 ప్రభాతవార్త*



గీతా జయంతి సందర్భంగ తిరుమల తిరుపతి దేవస్థానం, ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో మహతి ఆడిటోరియం సంయుక్తంగా నిర్వహించిన కార్యర్మకంలో జ్యోతిష్య విద్యలో ఉత్తమ ప్రతిభను కనపర్చిన వారికి పురస్కారాలను అందజేశారు. అందులో భాగంగా నారాయణపురం మండలానికి చెందిన అందోజు నర్సింహాచారికి జ్యోతిష్య శిరోమని పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ప్రధాన అర్చకులవంశంలోని 26వ తరం టిఎపి రంగాచారి, విశ్రాంత స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఇఓ టిటిడి డా॥నారాయణ, డైరెక్టర్ డా॥సి.నరసింహాస్వామి, జ్యోతిష్య పండితులు అరుణ్ మహేష్ గార్ల చేతుల మీదుగా నర్సింహాచారి పురస్కారంను అందుకున్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త) :*
భువనగిరి పట్టణకేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపల్ ఎన్ చంద్రమోళి ఆధ్వర్యంలో శనివారం 62వ ఆవిర్భావ దినోత్సవం, 8వ వార్షికోత్సవం సందర్భంగా క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. మనోహర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎమ్‌హెచ్‌ఓ), హాజరయ్యారు. గౌరవ అతిథులు డా. రాజ్‌కుమార్, మిథిన్ రాజ్, కరణ్ పాల్గొని జ్యోతిప్రజ్వలన, జెండా ఆవిష్కరణ చేసి క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత నృత్యం, దేశభక్తి గీతం "భారత కా స్వర్ణిమ్ గౌరవ్" కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" అనే నృత్యాన్ని ప్రదర్శించి భారతదేశ వైవిధ్యాన్ని ప్రతిఫలించారు. మార్చ్ పాస్ట్, టార్చ్ బేరింగ్ వేడుక, మాస్ డ్రిల్, అక్రోబాటిక్స్, యోగ ప్రదర్శనలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు






# గిరిజన సంక్షేమ పాఠశాలలో మెనూ కార్యక్రమం ప్రారంభం

*పెద్దవూర, డిసెంబర్ 14 (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న న్యూడైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాల, జూనియర్ కాలేజీలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పెషల్ అధికారి పెద్దవూర ఎంపీడీవో ఉమాదేవి, ముఖ్యఅతిథులుగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటక వెంకట్ రెడ్డి, పగడాల నాగరాజు, శ్రీనివాస్, మురళి, నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. విద్యార్థులకు సమకూర్చిన ఆహార పథకం గురించి వివరించి, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నూతన డైట్ మెనూ ఆవిష్కరణ చేసి, సహపంక్తి భోజనం చేశారు. ప్రిన్సిపాల్ మంగ్తా భూక్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.



# దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు ప్రారంభం

## - వైభవోపేతంగా శోభాయాత్ర

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*
హుజూర్‌నగర్ పట్టణంలో దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు శనివారం షిర్డీ సాయి సమాజం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుర వీధుల గుండా దత్తాత్రేయ స్వామివారిని అశ్వాల రథంపై వైభవోపేతంగా శోభాయాత్ర నిర్వహించారు. సాయి భక్తులు ప్రతి ఇంటికి, దుకాణాలకు, ఇతర కార్యాలయాలకు వెళ్లి భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా జగన్‌నాయక్ కోలాట బృందం నృత్యాలు పట్టణ వాసులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో సాయిసమాజం అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య, కార్యదర్శి ఒరుగంటి నాగేశ్వరరావు, కోశాధికారి తొడుపునూరి శేఖర్, నాయకులు కుక్కడపు రామ్మోహన్‌రావు, ఆకుల రాము, పూరె వెంకయ్య, గుండా రమేష్‌బాబు, మాశెట్టి శ్రీనివాస్, గోపయ్య, గణేష్, వంకాయల నర్సింహారావు, రమణ, నోముల సీతారామయ్య, ముక్కా ధనేష్, మైలవరపు నాగేశ్వరరావు, పాలిశెట్టి వెంకటేశ్వర్లు, వీర్లపాటి భాస్కర్, ప్రతాప్‌రెడ్డి, స్వామి, చల్లా వెంకటేశ్వర్లు, వంకాయల పద్మావతి, వెంకటలక్ష్మి, మామిడి విజయ, ఎరగాని మౌనిక, పెద్ది పుష్ప, వంకాయల లక్ష్మీ, నోముల కామేశ్వరమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు జానకి రామశర్మ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ప్రతిభతో రాణించాలి.

*... హుజూర్ నగర్ టౌన్,డిసెంబర్ 14, (ప్రభాతవార్త) :*
తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు గొప్పగా చదవాలని హుజూర్నగర్ హార్టికల్చర్ అధికారి ప్రదీప్తి అన్నారు. శుక్రవారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేక డైట్ చార్జీల మెనూ కరదీపికను ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు గతంలో ఎన్నడూ లేనంత గొప్పగా పెంచిందన్నారు. కొత్త డైట్ చార్టు గొప్ప గొప్ప ఫుడ్ రెస్టారెంట్లను తలదన్నేలా ఉందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం మంచి విద్యను ప్రభుత్వ అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు సౌకర్యాలను సద్వినియం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని, ఈ విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు.అనంతరం అతిధి ప్రదీప్తి , ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వర్లు,విద్యార్థులు తల్లిదండ్రులు, అధికారులతో కలిసి సహపంక్తి భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను, తల్లిదండ్రులను అలరించాయి కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ గౌరవ అధ్యక్షుడు కందుకూరి గురవయ్య, అధ్యక్షురాలు విజయ నిర్మల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు




# ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ..

*అడ్డగూడూరు, డిసెంబర్ 14 (ప్రభాతవార్త):*
సీఎం కప్పు మండల సాయి క్రీడలు ముగిసినట్లు ఎంపీడీవో శంకరయ్య శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి విజేత జట్లు ఇవే కబడ్డీ బాలురు భాగంలో చౌల్లరామారం విద్యార్థులు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి జానకీపురం, కబడ్డీ బాలికల విభాగంలో కోటమర్తి విద్యార్థులు ప్రథమ బహుమతి, వాలీబాల్, బాలురు, బాలికల విభాగంలో మొదటి బహుమతులు అడ్డగూడూరు హై స్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు. గెలుపొందిన జట్ల క్రీడాకారులను ఎంపీడీవో, ఎమ్మార్వో, మండల ఫిజికల్ డైరెక్టర్లు అభినందించారు. జిల్లాస్థాయి సీఎం కప్పు క్రీడల్లో రాణించాలని సూచించారు

# ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా అధ్యక్షుడిగా రేవ ఎస్ జూడ

*భువనగిరి రూరల్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త) :*
ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ఎన్నికలు హైదరాబాదులోని స్థానిక బేతేల్ చర్చిలో ఎన్నికల అధికారిగా రిటైర్డ్ ఇంజనీర్ కెమ్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల్లో మూడవసారి రేవ ఎస్ జూడ ఏకగ్రీవంగా



ఎన్నికైన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవంగా మూడోసారి ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మిషన్ ఫీల్డ్ కు సంబంధించిన సేవలో భాగమై మిషన్ ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తానని, అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకుంటానని, కోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. ఆయనతోపాటుగా కార్యదర్శిగా రేవా ఎండి సామేల్, ట్రెజరీగా రేవా హెబ్ ఏసయ్య, బోర్డు డైరెక్టర్లుగా రేపకే ఆంధ్రియ, కే ఏలియా, రేవ ఇ డేవిడ్, రేవా రాకేష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా రేవ సి డేవిడ్, రేవ ఇ జాకబులు మిషన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల మిషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# రాజీ పడి స్నేహ పూర్వక మార్గంలో జీవించాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి: జయరాజు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త) :*
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్ అదాలత్ లను అన్ని కోర్టుల ప్రాంగణంలో నిర్వహించి 8 సివిల్ , 2128 క్రిమినల్ , సైబర్ క్రైమ్స్ కేసులును,




బ్యాంకు, బి. ఎస్. ఎన్. ఎల్ 56 ప్రి లిటిగేషన్ కేసులగా మొత్తం 2192 కేసులును పరిష్కరించినట్లు తెలిపారు. పట్టణ కేంద్రంలోని కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ. జయరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీ పడదగు కేసులను రాజీ పరుచుకొని స్నేహ పూర్వక జీవనాన్ని సాగించాలని తద్వారా కుటుంబ శ్రేయస్సుకు పాటుపడాలని తెలిపారు. రెండు క్రిమినల్ కేసులలోని బాధితులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా 18 లక్షల నష్ట పరిహారాన్ని అందచేసారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, అదనపు డి.సి.పి సి.హెచ్ లక్ష్మీనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాథ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేషనల్ లోక్ అదాలత్ లో 320 కేసులో పరిష్కారం

*రామన్నపేట, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*
మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో శనివారం జరిగిన నేషనల్ లోక్ అదాలత్లో పలు రకాల కేసులలో బ్యాంకు, బిఎస్ఎన్ఎల్, క్రిమినల్, సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రీ లిటిగేషన్ ఇలాంటి కేసులో 320 పరిష్కారమయ్యాయి అని జూనియర్ (ప్రిన్సి)పల సివిల్ జడ్జి ఎస్. శిరీష తెలిపారు కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ లో పాల్గొన్న వారు ఈ సందర్భంగా మాట్లాడారు కేసుల ద్వారా ప్రజలలో వచ్చే లిటిగేషన్స్ ను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ జినూకలప్రభాకర్ ఉయ్యాల హనుమంతు గౌడ్, లింగయ్య సత్తయ్య మామిడి వెంకటెడ్డి శ్రవణ్ కుమార్ బర్ల దేవిడ్ నకరికంటి మొగులయ్య యాదయ్య రమేష్ సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై మల్లయ్య కోర్టు సూపర్ ఇండెంట్లు నారగోని గంగాభవాని బాలగోని శివరాజు పాల్గొన్నారు

# గురుకులాల్లో విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచిన ప్రభుత్వం

## .ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు మంచి పేరు తేవాలి

## .జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్14, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో శనివారం నిర్వహించిన డైట్ ప్లాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్ఫోటిక్ ఛార్జీలు 200 పెంచడం జరిగిందన్నారు. ప్రతిరోజు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి మెనూ అందించాలో నెలవారి మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం అన్ని రకాల వసతులు గురుకుల పాఠశాలలో పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు కల్పిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలు విద్యార్థుల సంక్షేమం కోసం గురుకుల పాఠశాలలో ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఏడాది ప్రభుత్వం 300 కోట్ల రూపా యలతో నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావడంతో పాటు జిల్లాలో మూడు చోట్ల పాఠశాల ఏర్పాటు పనులను ప్రారంభించడానికి శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. ఈ పాఠశాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య, మోలిక వసతులు డిజిటల్ క్లాస్ రూమ్ లు,క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఇందులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు మహారాష్ట్రలోని మాలేగావ్ సైనిక్ పాఠశాలలో చదివి ఈ స్థానానికి వచ్చాన ని తెలుపుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు తనలాగే ముందస్తు లక్ష్యాలతో, ఉన్నతమైన ఆలోచనలతో రాణించి గొప్ప స్థానానికి ఎదగాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించి శార్యకంగా మానసికంగా దృఢంగా తయారు కావాలని కోరారు.హుజూర్నగర్ మైనార్టీ గురుకుల పాఠశాల చాలా చక్కగా ఉంది ఇందులో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు మంచి బహుమతులు అందిస్తానని తెలిపారు. అలాగే పాఠశాలకు ఆర్ఓ మంచినీటి ప్లాంట్ మంజూరు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు ఆహుతులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో , తహసిల్దార్ మందాడి నాగార్జున రెడ్డి, ఏ డి ఏ రవి నాయక్ ,మున్సిపల్ కమిష నర్ కే. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యా యినిలు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు



# విద్యార్థుల అరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, డిసెంబరన 14 ప్రభాతవార్త*

భావి భారత పౌరులుగా అరోగ్యవంతమై భవిష్యత్ తరాలకు బాటలు వేసే విద్యార్థుల అరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. ప్రభుత్వం గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు తదితర రెసిడెన్షియల్ ప్రాతిపదికన నిర్వహించే సంవత్సరంలో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన సందర్భంగాశనివారం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం2008 తర్వాత మళ్లీ ఈ ప్రజాప్రభుత్వంలో విద్యార్థులకు అండగా ఉండే విధంగా వారి బంగారు భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని వారికి నాణ్యమైన, మెరుగైన పోషక విలువలతో కూడిన పౌస్టికాహారం అందించే లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయంఅభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్‌కు బాటలు వేసేలా విద్యారంగంలో మంచి ఫలితాలుసాధించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ ఇతరత్రా ఎలాంటి అవసరాలు ఉన్న తమకు తెలియజేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం అవంతీపురం గిరిజన సంక్షేమ పాఠశాల, కళాశాలలో శనివారంకామన్ నూతన డైట్ మెనూను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రులతో కలిసి మాట్లాడారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మెను విషయమై అడిగి తెలుసుకున్నారు. స్టోర్‌రూమ్ నిత్యావసర సామాగ్రిని, కిచెన్ రూమ్‌లో వంటలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అయన వెంట తహాశీల్దార్ హరిబాబు, ఇంచార్జి ఎంపిడిఓ ఎం.రమేష్, ఎఇ నరేష్,ప్రిన్సిపల్ అజయ్‌కుమార్, ఉపాధ్యాయులున్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహంలో నూతన డైట్‌మెనును సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ ప్రారంభించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో తహశీల్ధార్ హరిబాబు, మున్సిపల్‌కమిషనర్ యూసుఫ్‌లుకొత్త మెను ప్రారంభించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ సావిత్రి, వార్డెన్ సంధ్యలున్నారు.



# బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

*అడ్డగూడూరు, డిసెంబర్ 14 ప్రభాత వార్త:*

అడ్డగూడూరు బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శనివారం ఎమ్మెల్యే మందుల సామేలు సందర్శించారు. పెరిగిన నూతన డైట్ చార్జీల పెంపు చార్ట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువులు పూర్తి చేసి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు. పాఠశాల రికార్డులను, వంట గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నర్ర సబిత, ఇంచార్జ ప్రిన్సిపాల్ విజీనా చౌదరి, ఎంపీడీవో శంకరయ్య, ఎమ్మార్వో శేషగిరిరావు, వైద్య అధికారి ప్రవీణ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్, మార్కెట్ డైరెక్టర్లు విద్యసాగర్ ,సోమయ్య, చిరంజీవి, జోజి, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రూప్2 పరీక్షలు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .

*సూర్యాపేట డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్2 పరీక్షలు నిర్వహించేందుకు 49 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ,కోదాడ రీజినల్ పరిదిలో 19 సెంటర్లలో 7887ఆభ్యర్దులు, సూర్యాపేట రీజినల్ లో 30 పరీక్ష కేంద్రాలలో 8970 అభ్యర్థులు మొత్తం 16857 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి 176 సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చే సుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 త్రీబ్బ సెక్షన్ విదించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా (49) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, (16857) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ..డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం. 5: 30 వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు, పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 163 బియన్ యస్ యస్ సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మోలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద న్ా ని ట ే ష ్ న ్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఎలాంటి అవసారానకైన 040 67445566, 0 4 0 222335566.,040 24746887,040 24746888. ఈ నంబర్లకు సంప్రదించాలని కలేక్టర్ ఒక ప్రకటనలో తేలిపారు.



విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364